విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 12 నవంబర్ 2023 8పేజీలు

పెద్దశేష వాహనంపై

శ్రీ బద్రినారాయణుడి అలంకారంలో సిరులతల్లి

విశాలాంధ్ర-తిరుపతి : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మ వారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో రెండవ రోజైన శనివారం ఉదయం ఏడు తలలు గల పెద్దశేషవాహనంపై శ్రీ బద్రి నారాయణుడి అలంకారంలో అమ్మవారు భక్తుల కు అభయ మిచ్చారు. అశ్వాలు, వృషభాలు, గజాలు ముందు కదులుతుండగా మంగళవాయిద్యాలు, భక్తుల కోలాటాలు, చెక్కభజ నల నడుమ అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ఉదయం 8 నుండి 10 గంటల వరకు వాహనసేవ సాగింది. అడుగడుగునా భక్తులు కొబ్బరికాయలు, కర్పూర హారతులు సమర్పించి అమ్మ వారిని సేవించు కున్నారు .శ్రీపద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్స వాలలో రెండవ వాహనం పెద్దశేషుడు. లక్ష్మీ సహితుడైన శ్రీవారికి దాసుడిగా, సఖుడిగా, శయ్యగా, సింహాసనంగా, ఛత్రంగా సమయోచితంగా సేవలందిస్తాడు. అభయ వరదహస్తయైన శ్రీవారి పట్టమహిషి అలిమేలు మంగకు వాహనమై తన విశేష జ్ఞానబలాలకు తోడైన దాస్యభక్తిని తెలియ జేస్తున్నాడు. సర్పరాజైన శేషుని వాహన సేవను తిలకించిన వారికి యోగశక్తి కలుగుతుంది .రాత్రి 7 గంటల నుండి 9 గంటల వరకు అమ్మవారు హంస వాహనంపై భక్తులకు కనువిందు చేయనున్నారు. వాహనసేవల్లో

2

ముక్కంటి సేవలో హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శనివారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుమతి జగడం కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఈమెకు దక్షిణ గోపురం వద్ద సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.

2

ప్రతి ఇంట్లో దీపావళి వెలుగులు నింపాలి

- టీటీడీ చైర్మన్ , ఈవో దీపావళి శుభాకాంక్షలు

విశాలాంధ్ర - తిరుమల :తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శ్రీ వారి భక్తుల జీవితాలలో దీపావళి వెలుగు రేఖలు ప్రసరించాలని, ప్రతి ఇంట్లో ఆనందం, సంతోషపు వెలుగులు వెల్లివిరియాలని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ఎవి ధర్మారెడ్డి ఆకాంక్షించారు. శనివారం ఒక ప్రకటనలో వారు శ్రీవారి

2

ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదిన వేడుకలు

2

దీపావళి పండుగను

ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి

- జిల్లా ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు : జిల్లా ఎస్పి

విశాలాంధ్ర-తిరుపతి: రాష్ట్ర డిజిపి కె.వి. రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు సిబ్బందికి ఎలాంటి ఘటనలు జరగకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేసామన్నారు. జిల్లా వ్యాప్తంగా గతంలో దీపావళి సందర్భంగా జరిగిన ఘటనలను దృష్టిలో పెట్టుకొని ఈ సంవత్సరం బాణసంచా తయారుచే యు/విక్రయించే దుకాణాల నిర్వహకులతో సమా వేశాలు నిర్వహించి, ఎవరైనా అనుమతి లేకుండా బాణ సంచా/టపాసులను ఇళ్లల్లో, షాపులలో, జన సముదా యాల మధ్య గోడౌన్లలో స్టాకు అనుమతి లేకుండా నిల్వలు చేసిన లేదా లైసెన్సు లేకుండా అనధికార విక్రయాలు జరిపిన, బాణాసంచా విక్రయించే దుకాణ దారులు పోలీసులు సూచించిన నియమ నిబంధనలను తప్పని సరిగా పాటిం చకపోయినా అట్టి వారిపై చట్టపరమైన

2

---- మౌలానా అబుల్ కలాం సేవలు ----

స్ఫూర్తిదాయకం

- జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి

విశాలాంధ్ర చిత్తూరు : మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత దేశానికి అందించిన సేవలు స్ఫూర్తి దాయకం జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి చిన్నారెడ్డి తెలిపారు. శనివారం అబుల్ కలాం ఆజాద్ 130 వ పుట్టిన రోజు సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్తూరు వారి ఆదేశాల మేరకు మైనా రిటీ ల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యం లో జిల్లా సచివాలయం లోని గ్రీవె న్స్ హాల్ నందు భారత రత్న జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భం గా మైనారిటీ సంక్షేమ దినోత్సవం

2

అందరి జీవితాలలో

దీపావళి సరికొత్త కాంతులు నింపాలి

ప్రజలకుదీపావళి శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు

విశాలాంధ్ర -చిత్తూరు : చీకటిని తరిమికొట్టి వెలుగులను నింపే ఈ దీపావళి పండుగ ప్రజలందరి జీవితాలలో సరికొత్తకాంతులు నింపాలని మన సారా కోరుకుంటూ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి,జిల్లా ఇన్చార్జి మంత్రి ఉష శ్రీ చరణ్,రాష్ట్ర అటవీ, విద్యుత్, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక భూగర్భ గనుల శాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక మరియు యువజనాభివృద్ధి శాఖ మంత్రి ఆర్కే రోజా, రాజంపేట చిత్తూరు పార్ల మెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిధున్ రెడ్డి,ఎన్. రెడ్డప్ప, జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్, జిల్లాకు చెందిన శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు,డి ఆర్ ఓ ఎన్. రాజశేఖర్ లు వేర్వేరుగా తెలిపారు. భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా భారతీయ పండుగలు నిలుస్తాయి. వాటిలో ఆనంద ఉత్సాహాలతో జాతి, కుల ,మత, వర్గ విభేదాలను విస్మరించి ప్రజలు సమైక్యంగా జరుపుకునే పండుగ దివ్య దీప్తుల దీపావళి. జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తులే శోభావళి .. విజయానికి ప్రతీక గా దీపావళి పండుగను జరుపుకుంటామని,ఈ దీపావళి అందరి జీవితాలలో అష్టైశ్వర్యాలు సుఖసంతోషాలు సరికొత్త వెలుగులు నింపాలని మనసారా కోరుకుంటు న్నామని తెలిపారు.

---- సీఎం జగనన్న పాలనలో ----

ప్రజల జీవితాల్లో వెలుగులు

దీపావళి శుభాకాంక్షలు తెలిపిన తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : సీఎం జగనన్న పాలనలో ప్రజల జీవితాల్లో మరెన్నో దీపావళి వెలుగులు విరాజిల్లుతాయని తుడా చైర్మెన్, చంద్రగిరి వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొ న్నారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. దీపావళి అంటేనే వెలుగు అని అజ్ఞానంపై జ్ఞానం.. దుష్టశక్తులపై దైవశక్తి గా పేర్కొన్నారు. అంతే కాకుండా చీకటిపై వెలుగు.. చెడుపై మంచి సాధించిన విజయాలకు

2

పండుగ అయినా పప్పులుడకవా....?

కేవలం బియ్యంకే పరిమితమైన చౌకధరల దుకాణాలు - గత ఆరు నెలలుగా కందిపప్పు ఇవ్వలేక చేతులెత్తేసిన ప్రభుత్వం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : చౌక దుకాణాల ద్వారా రేషన్ కార్డు దారులకు అందించాల్సిన కందిపప్పు గత ఆరు నెలలుగా ఇవ్వకుండా చేతులెత్తేసిన పరిస్థితి రాష్ట్రంలోని వైసిపి పాలనలో ఏర్పడిందని చిత్తూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చినబాబు దుయ్యబట్టారు. శనివారం రామచంద్రాపురం మండలం కమ్మపల్లిలో బాబు ష్యరీరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి తిరిగి కరపత్రాలను పంచారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండగలు అన్ని వర్గాల ప్రజలకు ఎంతో ముఖ్యమైనవని, ఖర్చులతో కూడుకున్నవన్నారు. 2019 జూన్‌లో రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం గతంలో తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మతాలకు అతీతంగా ఇస్తుండిన సంక్రాంతి కానుక , రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుకలు పూర్తిగా కనుమరుగయ్యాయని వాపోయారు. దీపావళి పండుగ ఆరు నెలల ముందు నుండే కందిపప్పు పూర్తిగా రేషన్ షాపులు ద్వారా ఇవ్వకపోవడం చాలా బాధా కరమన్నారు. పండుగల సమయంలో కూడా కందిపప్పు ఇవ్వకపోవడంతో పండుగకు కూడా

2

శ్రీ బద్రినారాయణుడి అలంకారంలో సిరులతల్లి

(మొదటి పేజీ తరువాయి) తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ చైర్మన్ శ్రీ భూమన కరుణాకర్ రెడ్డి, చంద్రగిరి ఎం.ఎల్.ఎ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దంపతులు, జేఈవో వీరబ్రహ్మం దంపతులు, ఆల య డిప్యూటీ ఈవో గోవిందరాజన్, విజివో బాలి రెడ్డి, ఏఈవో రమేష్, ఆలయ అర్చకులు బాబు స్వామి, సూపరిండెంట్ శేషగిరి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు సుభాష్, గణేష్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పండుగ అయినా పప్పులుడకవా....?

(మొదటి పేజీ తరువాయి) పప్పులు ఉడకవా అంటూ ఆయన ప్రభుత్వ చర్యల పైన అస హనం వ్యక్తం చేసారు. వైసీపీ ప్రభుత్వా నికి ప్రజల సంక్షేమం పట్టడం లేదన టానికి ఇది ఒక తార్కాణమన్నారు. చంద్రబాబు తిరిగి ముఖ్య మంత్రి అయితే అన్ని వర్గాలకు సంక్షే మ అభివృద్ధి కార్యక్రమాలు పునరుద్దరిస్తారని భరో సా కల్పిం చారు. ముఖ్యంగా చంద్రగిరి నియోజకవర్గంలోప్రజలుఎన్నోఅష్టకష్టాలనువడుతుండటంపైఆందోళనవ్యక్తంచేశారు.ఈకార్యక్రమంలోపలువురునాయకులు,కార్యకర్తలు,మహిళలు,యువత,అభిమా నులు పాల్గొన్నారు.

స్ఫూర్తిదాయకం

(మొదటి పేజీ తరువాయి) జాతీయ విద్యాదినోత్సవము నిర్వహించారు. ఈ సందర్భంగా మైనార్టీ సంక్షేమ అధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాను సారం మైనారిటీల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో భారత రత్న జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి జయంతి సందర్భంగా మైనారిటీ సంక్షేమ దినోత్సవం జాతీయ విద్యాదినోత్సవము సునిర్వహించామ న్నారు.రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని వీటన్నిటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో హైకోర్టు న్యాయమూర్తి

(మొదటి పేజీ తరువాయి) దర్శనా నంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి

(మొదటి పేజీ తరువాయి) కఠిన చర్యలు తీసుకుంటాము అని హెచ్చరించారు. అంతేకాకుండా జిల్లాలో స్థానికంగా మందుగుండు సామాగ్రి తయారుచేసే ప్రాంతాలు, దీపావళి మందుగుండు సామాగ్రి స్టోరేజ్ గోడౌన్లు మరియు అమ్మకాలు జరిగే ప్రదేశాల పైన ఇప్పటికే ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు ఆకస్మిక తనిఖీలు స్వయంగా నిర్వహించామన్నారు. సమాచారం కొరకు 100/112జిల్లాలో ఎక్కడైనా అక్రమంగా మందు గుండు సామాగ్రి తయారు చేసిన, విక్రయాలు జరుపుతున్నట్లు సమాచారం ఉంటే ప్రజలు వెంటనే 100/112కి గాని మీ దగ్గర లోని స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తిచేసారు.జిల్లావ్యాప్తంగా 4 మందుగుండు సామాగ్రి తయారు చేయు ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాలపై నిరంతర నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది.దీపావళి మందుగుండు సామాగ్రి నిల్వ చేసుకునేందుకు జిల్లా వ్యాప్తంగా 23 లైసెన్సులు జారీచేసాము .అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా దీపావళి సందర్భంగా విక్రయాలు జరుపుకునేందుకు ఇప్పటివరకు అధికారికంగా 147 షాపులకు లైసెన్సు మంజూరు చేసాము.గతంలో జరిగిన ఘటనలో ప్రమేయం ఉన్న వ్యక్తులను గుర్తించి ఇప్పటివరకు ఒకరిని బైండోవర్ చేయడంతో పాటు, 86 మందికి నోటీసులు జారీ చేయడం జరిగింది అన్నారు.బాణాసంచా విక్రయించే దూకాణదారులు ఈ క్రింది నియమనిబంధనలను తప్పని సరిగా పాటించాలి:-బాణాసంచా నిల్వచేసే కేంద్రాల నిర్వాహకులు, తయారీ చేసేవారు, విక్రయాలు చేసేవారు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలి.బాణసంచా సామాగ్రి తయారీ, నిల్వ కేంద్రాలు ప్రజల నివాస ప్రాంతాలకు నిర్దిష్ట దూరంలో ఉండాలి.ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ అన్నింటినీ తప్పనిసరిగా పాటించాలన్నారు.పై వాటిలో విధులు నిర్వహించే వారికి అగ్ని ప్రమాదం సంభవిస్తే తీసుకోవలసిన చర్యలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. బాణాసంచా విక్రయ దుకాణాలను జనావాసాలకు, విద్యాసంస్థలకు, హాస్పిటల్స్ కు దూరంగా అధికారులు సూచించిన ప్రదేశంలోనే బాణాసంచా విక్రయాలు జరగాలన్నారు. బాణాసంచా విక్రయ దుకాణాల మధ్య కనీస నిర్దిష్ట దూరం ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలి.ప్రతీ దుకాణం వద్ద అగ్ని నిరోధక సిలెండర్లు, తగినంత పొడి ఇసుక, కావాల్సిన నీరు అందుబాటులో ఉండాలి.మైనర్లను బాణసంచా నిల్వచేసే కేంద్రాల వద్ద మరియు తయారీ లేదా విక్రయ పనుల్లో వారిని వినియోగించరాదు.లైసెన్స్ కలిగి ఉన్న విక్రయదారులు లైసెన్స్ లేని వారికి విక్రయించి, తద్వారా ఏదైనా ప్రమాదం సంభవించినా, దానికి లైసెన్స్ దారులదే పూర్తి బాధ్యత వహించాలి.లైసెన్స్ కలిగిన విక్రయాదారులు తమ లైసెన్స్ ను దుకాణం వద్ద తప్పనిసరిగా అందరికీ కనిపించే విధముగా ఉంచాలి.అనుమతి పొందిన దుకాణదారులు అధికారులు సూచించిన సమయాల్లో మాత్రమే విక్రయాలు జరపాలి. ఆదే విధంగా దీపావళి రోజున సాయింత్రం 5 గంటల తరువాత ఎటువంటి అమ్మకాలను జరపరాదు.దీపావళి పండుగ సందర్భంగా బాణాసంచా కాల్చే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు:- చిన్నారులు తల్లితండ్రుల పర్యవేక్షణలోనే బాణాసంచా కాల్చాలి .బాణాసంచా కాల్చేటపుడు కాటన్ దుస్తులు ధరించాలి.రోడ్డు వెంబడి వెళ్ళే వాహనాలకు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా టపాసులు కాల్చుకోవాలి.ముందుజాగ్రత్తగా బకెట్ లలో నీరు అందుబాటులో ఉంచుకొని జాగ్రత్త వహించాలి.లైసెన్స్ ఉన్న దుకాణంలోనే బాణా సంచా కొనుగోలు చేయాలి. బాణసంచా ప్యాకెట్ పై ముద్రించిన తయారీ తేదీ, ప్యాకెట్ పై తయారీదారు ముద్రించిన జాగ్రత్తలను పాటించాలి.పెద్దలు టపాసులు కాల్చేటపుడు పిల్లలను దూరంగా ఉంచాలి.ప్రథమ చికిత్సకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలి. అనుకోని ప్రమాదం జరిగి గాయాలు అయితే తక్షణం సమీపంలోని ఆస్పత్రికి తరలించాలి.ఇంటిలోపల బాణాసంచా కాల్చకూడదు.సగం కాలిన టపాసులను మళ్ళీ వెలిగించే ప్రయత్నం చేయడం, ముట్టుకోవడం ప్రమాదకరం. దయచేసి అలా చేయకండి. గాజు సీసాలు, ఇనుప రేకులతో కూడిన డబ్బాలలో బాణసంచా కాల్చడం చాలా ప్రమాదకరం. దయచేసి అలా కాల్చకండి.ఆస్పత్రుల వద్ద, వీధిలో సంచరించే జంతువుల వద్ద బాణాసంచా కాల్చరాదు.పైన తెలిపిన సూచనలను ప్రజలందరూ పాటిస్తూ దీపావళి పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరుకొంటున్నామన్నారు.ఈ ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి లు వెంకట్రావు అడ్మిన్, కులశేఖర్ లా-ఆర్డర్, క్రైమ్ విమలకుమారి, డిఎస్పి లు యస్బి గిరిధర,క్రైమ్ రవి కుమార్ సిబి శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రజల జీవితాల్లో వెలుగులు

(మొదటి పేజీ తరువాయి) ప్రతీకగా జరుపు కునే పర్వదినంగా అభివర్ణించారు. ప్రజలు సకల సంపదలు, సంతోషాలతో వారి జీవితాల్లో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు.

ప్రతి ఇంట్లో దీపావళి వెలుగులు నింపాలి

(మొదటి పేజీ తరువాయి) భక్తులకు, ఉద్యోగులకు, శ్రీవారి సేవకులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.శ్రీవారి అనుగ్రహంతో రాష్ట్రం మరియు దేశం సర్వతోముఖాభివృద్ధి సాధించాలని వారు కోరారు. ......నేడు శ్రీవారి ఆలయంలో దీపావళి ఆస్థానం.....తిరుమల శ్రీవారి ఆలయంలో దీపావళి పండుగ సందర్భంగా ఆదివారం ఉదయం 7 నుండి ఉదయం 9 గంటల వరకు బంగారు వాకిలి ముందు గల ఘంటా మండపంలో దీపావళి ఆస్థానం జరుగుతుంది.

అబుల్ కలాం ఆజాద్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-తిరుపతి : దేశ సాంస్కృతిక సాంప్రదా యాలను సంస్కృతిని ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్య వంతులు చేస్తూ దేశసమగ్రతకు, అందరికీ ఉన్నత విద్య అందించేందుకు పాటుపడిన మహనీ యుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ శ్రీమతి కమిషనర్ హరిత ఐఏఎస్ అన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాల యంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీమతి హరిత ఐఏఎస్, మున్సిపల్ కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యులు ఇమామ్, కార్పొరేటర్ నరేంద్ర, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొని మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో విద్యారంగంలో సంస్క రణలు చేపట్టి, సంస్కృతిక, సాంప్రదాయాలను ప్రజలకు వివరిస్తూ వారిలో చైతన్యాన్ని నింపుతూ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేశారని అన్నారు. దేశసమగ్రతకు, సమైక్యతకు, మతసామరస్యానికి పాటుపడిన మహనీయుడు అబుల్ కలామ్ మజాద్ అని పేర్కొన్నారు. ఇలాంటి మహనీయుడుని ఆద ర్శంగా తీసుకొని నేటి తరం వారు ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నరేంద్ర, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, ఆర్.ఓ. సేతు మాధవ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్ రెడ్డి, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, మేనేజర్ చిట్టిబాబు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, మున్సిపల్ ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

సాలి కాలనీలో జగనే ఎందుకు కావాలి

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి మున్సిపాలిటీలో సాలి కాలనీ సచివాలయ పరిధిలో ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలినందు ఈ వైఎస్ఆర్పి జెండా ఆవిష్కరణ ప్రోగ్రామ్ లో పాల్గొని వైయస్ ఆర్ సీపీ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి సమన్వయకర్త శ్రీ.నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఈ కార్యక్రమానికి వెంకటగిరి మున్సిపల్ కౌన్సిలర్లు మండల పార్టీ ప్రెసిడెంట్లు, మండల ఇంచార్జ్ లు వైఎస్ఆర్పి పార్టీ సీనియర్ నాయకుడు మరియు కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గూడూరులో ఘనంగా మౌలానా జయంతి వేడుకలు

విశాలాంధ్ర - గూడూరు : స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి విద్యా శాఖామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు గూడూరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్అండ్ బీ అతిథిగృహం వద్ద ఏర్పాటుచేసిన ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే వరప్రసాద్ రావు, స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ, వైసీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరప్రసాద్ రావు మాట్లాడుతూ మైనారి టీలు, క్రైస్తవులు, హిందువులు మహనీయుల విగ్రహాలు పెట్టాలని కోరారని, వెంటనే ఏర్పాటు చేశామన్నారు. వేడుకలు జరుపుకునేందుకు అనువుగా ఉంటుందని చొరవ తీసుకున్నా మన్నారు. అందరూ గౌరవించుకోదగ్గ మహనీయుడు అబుల్ కలాం ఆజాద్ అని ఎమ్మెల్యే కొనియాడారు. స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ మహనీయుల విగ్రహాలు ఎమ్మెల్యే ఏర్పాటుచేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఎమ్మెల్యే కు పట్టణ ప్రజలు, మైనారిటీల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఎవరికీ రాని ఆలోచన ఎమ్మెల్యే కు వచ్చిం దన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేశారని, ఓపెన్ స్కూల్స్ తీసుకొచ్చారని గుర్తుచేశారు. యూజీసీ గ్రాంట్ ఏర్పాటు చేసి దేశంలో కళాశాలల అభివృద్ధికి దోహదపడ్డారన్నారు. ఆ మహనుభావుడ్ని తలచుకుంటూ నివాళి అర్పించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు ముందస్తు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తిని విజయకుమార్, బొమిడి శ్రీనివాసులు, అజీజ్ ఖాన్, సతీష్ రెడ్డి, భాస్కర్ గౌడ్, సురేష్ రెడ్డి, సాయి, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దశేష వాహన సేవలో ఆధ్యాత్మిక పుస్తకాల ఆవిష్కరణ

విశాలాంధ్ర-తిరుపతి : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండో రోజైన శనివారం ఉదయం జరిగిన పెద్దశేష వాహన సేవలో మూడు ఆధ్యాత్మిక పుస్తకాలను టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి ఆవిష్కరించారు.శ్రీ తాళ్ళపాక పదకవుల సంకీర్తనలు-ఆచార్య కె. సర్వోత్తమరావు ఆంధ్ర వాగ్గేయకారులలో తాళ్ళపాక అన్నమయ్య పెద్దతిరుమలయ్య, చిన్న తిరుమలయ్య శ్రీవేంకటేశ్వరస్వామిని కీర్తించిన ధన్యజీవులు. వీరిలో 15వ శతాబ్దానికి చెందిన శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులు పదకవితకు ఆద్యుడు. అన్నమయ్య శ్రీవారి మహిమలను, క్షేత్రాన్ని, తీర్థాలను మాత్రమే కాకుండా శ్రీవారి సేవలను సేవకులనుకూడా. కొనియాడారు. విశేషంగా వివిధ దేవతామూర్తులతో శ్రీవారికున్న అభేదాన్ని, అనుబంధాలను కూడా విశ్లేషించారు.ఈ తాళ్ళపాక కవుల సంకీర్తనలను శృంగార, ఆధ్యాత్మిక, యోగ కీర్తనలుగా పరిశోధకులు తెలియజేశారు. తాళ్ళపాక కవులు ఈ కీర్తనలలో కళ్ళకు కట్టినట్టుగా శ్రీవారి సేవలను, కైంకర్యాలను వర్ణించి దర్శింపజేశారు. తాళ్ళపాక కవుల సంకీర్తనలలో కల్యాణోత్సవ సంకీర్తనలు, అభిషేక సంకీర్తనలు, రథోత్సవ సంకీర్తనలు, హనుమత్సంకీర్తనలు అనే నాలుగు అంశాలకు సంబంధించిన సంకీర్తనలను ఒక చోట చేర్చి, వాటికి విడివిడిగా విశ్లేషణాత్మకమైన చక్కటి పీఠికతో "శ్రీ తాళ్ళపాక పదకవుల సంకీర్తనలు" అనే పేరున టీటీడీ ద్వారా ఆచార్య కె. సర్వోత్తమరావు భక్తలోకానికి అందిస్తున్నారు.భగవద్గీత (విప్పత్తి వ్యాఖ్య) -డా.గిరిధర్ బోరె భగవద్గీతను తరచుగా "గీత" అని సంక్షిప్త నామంతో పిలుస్తారు. దీనిని "గీతోపనిషత్తు" అని కూడా అంటారు, భగవద్గీతలో భగవంతుని తత్త్వము, ఆత్మ తత్త్వము, జీవన గమ్యము, గమ్యసాధనా యోగములు బోధింపబడినవి. భగవద్గీత, మహాభారత ఇతిహాసములోని భీష్మ పర్వము 25వ అధ్యాయం మొదలు 42వ అధ్యాయం వరకు 18 అధ్యాయములు భగవద్గీతగా ప్రసిద్ధము. కాని గీత ఒక ప్రత్యేక గ్రంథముగా భావింపబడుతుంది. సాక్షాత్తు కృష్ణ భగవానుడు అర్జునుని ఒక నిమిత్తమాత్రునిగా చేసుకొని సకల ప్రపంచానికి బోధించిన జ్ఞానము భగవద్గీత. కనుక ఇది హిందువుల పరమ పవిత్ర గ్రంథాలలో ఒకటి. సిద్ధాంత గ్రంథమైన భగవద్గీతయందు వేద, వేదాంత, యోగ విశేషాలున్నాయి. భగవద్గీతకు త్రిమతాచార్యులు వ్యాఖ్యానాలు వ్రాశారు. మధ్వాచార్యుల అనే పరంపరలో వచ్చిన మంత్రాలయ శ్రీరాఘవేంద్రస్వాములవారు భగవద్గీతకు 'గీతా వివృత్తి' వ్యాఖ్యను రాశారు. ఆ వ్యాఖ్యను బెంగళూరుకు చెందిన డా? గిరిధర్ బోరె ఇంగ్లీషులో అనువాదం చేసి టీటీడీ ద్వారా భక్తలోకానికి అందిస్తున్నారు.శ్రీ విద్యా విలాసమ్-శ్రీ కొలిచిన అద్వైత పరబ్రహ్మ శాస్త్రి వేదాంతము యొక్క సత్యము లేదా పరమార్థమే అద్వైతసిద్ధాంతము. ప్రణవనాదమైన ఓంకారము మరియు బీజాక్షరములు దీనిని సమర్థిస్తాయి. వేదాంతము యొక్క ప్రణవనాదము ఓం, హ్రీం, మరియు అహం అనేవి శక్తి మరియు శివ బీజాక్షరములు, ప్రణవము యొక్క అంతము బిందువు అనగా శక్తి.సాధకుడి సాధన ఫలించి దేవతా చేతన లభ్యమైనప్పుడు దానిని శ్రీవిద్య అంటారు. శ్రీవిద్యావిలాసము శ్రీ శంకరభగవత్పాద శిష్య ప్రణీతము. ఈ గ్రంథాన్ని శ్రీవిద్యోపాసకులు అయిన శ్రీ కొలిచిన అద్వైత పరబ్రహ్మశాస్త్రి గారు సంకలనం చేశారు. శ్రీవిద్యావిలాసంలో 7 ఉల్లాసాలు ఉన్నాయి. వీటిలో శ్రీవిద్యా ఉపాసన గురించి క్షుణ్ణంగా వివరించబడింది. బీజాక్షరాలతో, మంత్రభాగంతో హోమవిధులతో ఆ పరదేవతను పొందే విధానాన్ని గురించి రచయిత శ్రీ కొలిచిన అద్వైత పరబ్రహ్మ శాస్త్రి చక్కగా వివరించారు.ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో శ్రీ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ గోవిందరాజన్, ప్రచురణల విభాగం ప్రత్యేకాధికారి డా. ఆకెళ్ల విభీషణ శర్మ, ఉపసంపాదకులు డా.నరసింహాచార్య, రచయితలు పాల్గొన్నారు.

104 వాహన సేవలు బేష్

విశాలాంధ్ర - కార్వేటినగరం : 104 వాహనం ద్వారా వైద్య సేవలు బేష్ గా ఉందని ముక్కరవానిపల్లి సర్పంచ్ గుణవతి లోకనాథం నాయుడు అన్నారు. శనివారం కత్తెరపల్లి గ్రామంలో 104 వాహనం గ్రామీణ ప్రాంత వాసులకు వైద్యం అందించడం వైసిపి ప్రభుత్వం గొప్పతనం అని పేర్కొన్నారు. చిన్నారులు వృద్ధులకు వైద్యాధికారిని డాక్టర్ హేమశ్రీ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని దీనిని సీఎం జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ గౌరీ వైద్య సిబ్బంది సుగుణమని వైసిపి నాయకులు పద్మనాభ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ

విశాలాంధ్ర - కార్వేటినగరం :కార్వేటి నగరం పంచాయతీలో 87వ బూతుకు సంబంధించి బజారు వీధిలో శనివారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి సీనియర్ నాయకులు కే వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ మేనిఫెస్టోలో మహాశక్తి పథకం తల్లికి వందనం, ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితం పథకాలను ప్రజలకు వివరించారు. అదేవిధంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించడం జరుగుతుందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అదేవిధంగా యువతకు ఉద్యోగాలు ప్రతి ఏడాది ఉపాధ్యాయ పోస్టులు డీఎస్సీ ద్వారా భర్తీ చేయడం, ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. బూత్ కన్వీనర్ కె సందాని, మురళి తదితరులు పాల్గొన్నారు.

పెరియా వారంలో బాబుతో భవిష్యత్తు గ్యారెంటీ

విశాలాంధ్ర - వెంకటగిరి : శనివారం వెంకటగిరి పట్టణంలో, 8వ వార్డు, పెరియవరం నందు నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచార కార్యక్రమంలో భాగంగా నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటి ఇంటికి తిరుగుతూ బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ బాండ్ రూపంలో లబ్ధిదారులకు అందజేస్తూ, ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను మరియు రేపు చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి సంక్షేమాల గురించి వారికి వివరిస్తున్న వెంకటగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఇంచార్జి కురుగొండ్ల రామకృష్ణ ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంఛార్జీలు, యూనిట్ ఇంచార్జీలు, బూత్ ఇంఛార్జీలు, రాష్ట్ర, తిరుపతి పార్లమెంట్, పట్టణ కమిటీ, స్థానిక వార్డ్ కమిటీ నాయకులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్పంచ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- పలమనేరు : గంగవరం మండలం కీలపట్ల సర్పంచ్ చంద్రశేఖర్ పుట్టినరోజు సందర్భంగా టిడిపి నాయకులు ఘనంగా శాలవా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి నాయకుల కు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలోసోమశేఖర్ గౌడ్,ప్రతాప్ కుమార్ రెడ్డి,దేవేందర్ రెడ్డి,సూరి, విశ్వనాథరెడ్డి, వెంకటేశు, శివరాం రెడ్డి, గిరి,పగడాల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని అధికారంలోకి తెచ్చుకుందాం

-రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతినాయుడు

విశాలాంధ్ర-తొట్టంబేడు: రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చుకుందామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు కోరుకున్నారు. తొట్టంబేడు మండలం రౌతుసూర మాల, లింగమనాయుడుపల్లె పంచాయతీల్లో శనివారం 'బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమం గాలి చలపతి నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానికులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. గాలి చలపతినాయుడు ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో తొట్టంబేడు మండలంలో గ్రీన్ ప్లై, ఖజారియా, సిరా, ఫ్లోరా వంటి ఎన్నో పరిశ్రమలు నిర్మించారన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 70 శాతం స్థానికులకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి మాట తప్పారన్నారు. నేడు ఎంతోమంది ఉద్యోగాలు రాక నిరుద్యోగులుగా వీధిన పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కూతవేటు దూరంలో ఉన్న పరిశ్రమల్లో ఉద్యోగాలు రాక వలస పోవాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. రౌతు సూరమాల, లింగమనాయుడు పల్లెలోని ప్రజలు తమ పొలాలను ఫ్యాక్టరీలకు అప్పగించి ఉద్యోగాలు వస్తాయని తమ పిల్లలు భవిష్యత్తులో బాగుపడుతారని ఆశపడ్డారన్నారు. కానీ ఇలా వీధిన పడే పరిస్థితి వస్తుందని వారు అనుకోలేదన్నారు. ఇందుకు జగన్ ప్రభుత్వ విధానాలే కారణమన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకుం టామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కన్నలి రత్నయ్య, ఘట్టమనేని శంకర్ నాయుడు, నెలబల్లి సునీల్ కుమార్, చింత గింజల సునీల్ కుమార్ ,వెంకటయ్య, అంకయ్య, గంధం శ్రీను, నీలమ్మ, వెంకటేషయ్య, లక్ష్మమ్మ, సుబ్బమ్మ, గుర్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

'ప్రజా రక్షణభేరి' స్కూటర్ ర్యాలీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: విజయవాడ వేదికగా ఈ నెల 15వ తేదీ బుధవారం జరిగే సీపీఎం ప్రజా రక్షణ భేరి బహిరంగ సదస్సును జయప్రదం చేయాలంటూ శనివారం స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. తొట్టంబేడు మండలం చిట్టత్తూరు నుంచి ర్యాలీ ప్రారంభమై కొత్తకండ్రిగ, శివనాథపాలెం మీదుగా పట్టణంలోని రాజీవ్ నగర్ కైలాసగిరి కాలనీకి చేరుకుంది. అంబేద్కర్ కూడలి నుంచి నాలుగు మాడవీధులులో ప్రజారక్షణ భేరి ఉద్దేశ్యంను సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పుల్లయ్య ప్రజలకు వివరించారు. ప్రజా ప్రణాళికకు వేదిక కానున్న ప్రజా రక్షణ భేరిని జయప్రదం చేసేందుకు ప్రజలు విజయవాడకు తరలి రావాలని పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి మండలంలో కూడా ప్రజారక్షణ భేరి స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంధం మణి, పెనగడం గురవయ్య, సంక్రాంతి వెంకటయ్య రాపూరు సుబ్రమణ్యం, రాజా, వెలివేంద్రం, వేణు గురునాథం, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో సీటీ స్కాన్ ఏర్పాటు చేయండి

ఎమ్మెల్యే బియ్యపు మధుకు ఎన్‌సీఆర్‌సీ ప్రతినిధుల విజ్ఞప్తి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో సీటీ స్కాన్ ఏర్పాటు చేయాలని జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను హెల్త్ అండ్ ఫుడ్ సేఫ్టీ ఏపీ కో-ఆర్డినేటరు హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం వైసీపీ కార్యాలయంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో శ్రీకాళహస్తి, వెంకటగిరి, సూళ్లూరుపేట, సత్యవేడు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సిటీ స్కాన్ ఏర్పాటు చేస్తే బాగుంటుం దనన్నారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన రెడ్డి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఏరియా ఆస్పత్రిలో సీటీ స్కాన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇక ఎన్ సీఆర్ సీ సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జాతీయ వినియోదారుల హక్కుల కమిషన్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ డిప్యూటీ ఛైర్మన్లు కోటేశ్వరబాబు, వినుకొండ మాధురి, స్టేట్ కో-ఆర్డినేటర్ వెంకట కిషోర్, ఆర్టీఐ ఇన్చార్జ్ భరత్ కుమార్ నాయుడు, స్టేట్ మెడికల్ ఆఫీసర్ హరీష్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపిటిసి గోపి మృతి

విశాలాంధ్ర - బుచ్చి నాయుడు కండిగ: మండలంలోని ఆలత్తూరు మాజీ ఎంపీటీసీ, గ్రామ కమిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోపికృష్ణ శనివారం గుండుపోటుతో మృతి చెందాడు.మండల తెలుగు దేశం పార్టీకి తీరని లోటు ఆయన ఆత్మ శాంతి చేకూరాలని భగవంతుని కోరుతూ తెలుగుదేశం మండల పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు దుఃఖిస్తున్నారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర-కార్వేటినగరం : మండలంలోని అన్నూరు పంచాయతీ కృష్ణ సముద్రం గ్రామానికి చెందిన జెస్సికి రెండవ పుట్టినరోజు సందర్భంగా శనివారం తల్లిదండ్రులు లక్ష్మీ వినోద్ కుమార్లు కార్వేటినగరంలోని రాస్ భద్రాచలంలో వృద్ధులకు అన్నదానం, స్వీట్ పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాస్ కోఆర్డినేటర్ ప్రకాష్ వృద్ధులు పాల్గొన్నారు.

అక్రమంగా అమ్ముతున్న టపాసులు పట్టివేత

విశాలాంధ్ర - పెద్ద పంజాణి : ప్రభుత్వ లైసెన్స్ లేకుండా అక్రమంగా అమ్ముకుంటున్న దాదాపు 2 లక్షల 59 వేల 629 రూపాయల విలువ చేసే టపాసులను శనివారం స్వాధీనం చేసుకున్నట్లు సీఐ కృష్ణమోహన్ తెలిపారు పోలీసుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి ముందస్తు సమాచారం మేరకు మండలంలోని నిడి గుంట గ్రామంలో చిన్న రెడ్డప్ప పీఆర్ కిరణ్ కుమార్ ఇద్దరు వ్యక్తులు అక్రమంగా లైసెన్సు లేకుండా అక్రమ ధనార్జన కొరకు పేలుడు స్వభావం కలిగిన ఉన్న టపాసులను హొసూర్ నుండి అక్రమంగా తెచ్చుకొని కాపురం ఉంటున్న ఇంట్లో నిల్వ ఉంచుకొని వారి అంగడి ముందు పెట్టుకొని అమ్ముతుండగా డిఎస్పీ మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆదేశాల మేరకు పెద్దపంజాణి ఎస్సై శ్రీనివాసులు పోలీస్ సిబ్బందితో వెళ్లి అక్రమంగా అమ్ముతున్న టపాసులను స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడి మృతి

విశాలాంధ్ర - పాకాల : గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి పాకాల మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. పాకాల మండలం పెద్దబయనపల్లి హరిజనవాడకు చెందిన ఎన్.భాస్కర్ కుమారుడు కిషోర్ (21) శుక్రవారం రాత్రి ఇంటి వద్ద నుండి నేంద్రగుంట కు స్కూటర్ పై వెళుతుండగా శంఖంపల్లి ఆంజనేయ గుడి సమీపంలో పూతలపట్టు, నాయుడుపేట జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహం బాగా నుజ్జు నుజ్జు అయ్యింది. ప్రమాద విషయాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై ఏఎస్ఐ వెంకటరత్నం కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

టీడీపీ, జనసేన పార్టీల
గెలుపుకు కృషి చేద్దాం

- జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చిత్తలూరు సుందర్ రామిరెడ్డి

విశాలాంధ్ర – గూడూరు : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు చేసే దిశగా జనసేన పార్టీ శ్రేణులు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చిత్తలూరు సుందర్ రామిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మణుక్రాంత్ రెడ్డి సూచనలతో శనివారం గూడూరు పట్టణంలోని జనసేన పార్టీ నియోజవర్గ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో సమన్వయకర్త తీగల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని పట్టణ, మండల అధ్యక్షులు, లీగల్ సెల్, ఐటీ విభాగం ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నమ్మ కాన్ని నిలబెట్టే విధంగా పార్టీ బలోపేతానికి కృషి చేద్దామని పిలుపుని చ్చారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిధిలోని అన్నీ నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. గూడూరు నియోజకవర్గంలో పార్టీ అధిష్టానం ఇచ్చే సూచనలతో తీగల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మం డల, వార్డు, కమిటీలు పూర్తి స్థాయిలో పని చేస్తున్నాయని అభినందించారు. తెలుగుదేశం పార్టీ నాయకులతో సమన్వయం చేసుకొని రాబోయే ఎన్నికల్లో జనసేన, తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడే విధంగా కృషి చేయాలని కోరారు. జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు తీగల చంద్రశేఖర్ మాట్లాడు తూ పార్టీ పెద్దల సూచ నలు, సలహాలతో నియోజవర్గ పరిధిలో జనసేన కమిటీ సభ్యులతో సమన్వయ పరచుకొని పార్టీ బలోపేతానికి పని చేస్తామన్నారు. గ్రామీణ, మండల స్థాయిలో జనసేన నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి మెలిసి కేంద్ర కమిటీ ఆదేశించిన కార్యక్రమాలను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర మంలో గూడూరు పట్టణ, మండల, కోట, వాకాడు, చిట్టమూరు అధ్య క్షులు పెద్దిశెట్టి ఇంద్రవర్ధన్, పొలిచర్ల భాస్క ర్, దామరాపు బాలసుబ్ర మణ్య, రౌతు శివ, గుండుబోయిన వాసు, నెల్లూరు రూరల్ నాయ కులు కన్నా, మోహన్, చంద్రశేఖర్, గూడూరు నాయకులు రాజశేఖర్, విజయ్, నాగార్జున, అక్బర్, క్రాంతి, వంశీ, కార్తీక్, ఓంకార్, మణి, మస్తాన్, లీగల్ సెల్ సభ్యులు మోహన్, సుమన్ ,రఘు, ఐటీ వింగ్ స్వరూప్, మహేష్, యస్వంత్ పాల్గొన్నారు.

సాయి కృష్ణ యాచేంద్రను సన్మానించిన కడప బ్రహ్మయ్య

విశాలాంధ్ర – వెంకటగిరి: వెంకటగిరి సంస్థానా దిసులు, వెంకటగిరి రాజా వారికి, రెండవ పర్యాయము తిరుమల తిరుపతి దేవస్థానం,,శ్రీ వెంకటేశ్వర భక్తి ఛానల్ చైర్ పర్సన్ నియ మింపబడిన సందర్భంగా, డాక్టర్ వెలుగోటి భాస్కర సాయికృష్ణ యాచేంద్రుల వారిని,,, మర్యాద పూర్వ కంగా కలిసి, శాలువాతో సత్కరించిమాజీ వెంకట గిరి మండల అధ్యక్షులు కడప బ్రహ్మయ్య,, మాజీ వెంకటగిరి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పులుకొల్లు రామయ్య నాయుడు, యూసఫ్ భాయ్,ముస్లిం మైనార్టీ నాయకులు,,, వెంకటగిరి నియోజకవర్గం

తిరుమలలో కార్తీక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

తిరుమల శ్రీవారి ద్వారదర్శనం కోసం

టికెట్లను ఆన్‌లైన్‌లో ఉంచిన 21 నిమిషాల్లోనే భక్తులు బుక్ చేసుకోవడం విశేషం.

విశాలాంధ్ర–తిరుపతి : డిసెంబర్ 23 నుంచి జనవరి 1వ తేదీ వరకు వైకుంఠ ద్వారదర్శనానికి రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం, శ్రీవాణి దర్శనం, గదుల కోటా టికెట్లను శుక్రవారం సాయంత్రం ఆన్‌లైన్‌లో టీటీడీ విడుదల చేసింది.2.25 లక్షల రూ.300 దర్శన టికెట్లను ఉదయం 10 గంటలకు విడుదల చేయగా, కేవలం 21 నిమిషాల్లోనే పూర్తయ్యాయి. వీటి ద్వారా టీటీడీకి రూ.6.75 కోట్ల ఆదాయం సమకూరింది.మరో 10 రోజులపాటు రోజుకు 2 వేల చొప్పున ఈ టికెట్లను అందుబాటులో ఉంచనున్నారు. శ్రీవాణి దర్శన టికెట్లను మధ్యాహ్నం 3 గంటలకు, గదుల కోటాను సాయంత్రం 5 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేశారు.తిరుమల శ్రీవారి ఆలయంలో దీపావళి పర్వదినం సందర్భంగా ఆదివారం దీపావళి ఆస్థానాన్ని టీటీడీ శాస్త్రోక్తంగా నిర్వహించనున్నది. ఈ సందర్భంగా కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను టీటీడీ రద్దు చేసింది.తోమాల, అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు. ఇదేరోజు శ్రీవారి ఆలయంలో ప్రొటోకాల్ దర్శనం మినహా బ్రేక్ దర్శనం రద్దు చేశారు. శనివారం బ్రేక్ దర్శనం సిఫారసు లేఖలు స్వీకరించడం లేదని టీటీడీ పేర్కొన్నది.పద్మావతి ఆలయంలో కార్తీక బ్రహ్మోత్సవాలు షురూ.తిరుపతి తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో శుక్రవారం కార్తీక బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పుష్ప ప్రదర్శన, శిల్పకళా ప్రదర్శన, పుస్తక ప్రదర్శన శాలను ఈవో ధర్మారెడ్డి ప్రారంభించారు. చెన్నైకి చెందిన హిందూ మహాసభ ట్రస్ట్ చైర్మన్ డీఎల్ వసంత్‌కుమార్ తదితరులు అమ్మవారికి ఆరు గొడుగులను కానుకగా అందించారు.టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి దంపతులు, జేఈవో సదా భార్గవి, జేఈవో వీరబ్రహ్మం దంపతులు, డిప్యూటీ ఈవో గోవిందరాజన్, వీజీవో బాలిరెడ్డి, పాంచరాత్ర ఆగమ సలహాదారు శ్రీనివా సాచార్యులు, కంకణ భట్టార్ మణికంఠస్వామి, అర్చకులు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

ఏడవ వార్డులో గడపగడపకి మన ప్రభుత్వం

విశాలాంధ్ర – వెంకటగిరి : వెంకటగిరి మునిసిపాలిటీ పరిధిలో కాలనీ సచివాలయం పరిధిలోని ఏడవ వార్డులో రెండో రోజు గడప గడప కు మన ప్రభుత్వం రాష్ట్రంలో పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత సీఎం జగన్ దే..మన రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు మరియు వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త. నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి పేర్కొన్నారు కాలనీ సచివాలయం 6వ వార్డు వార్డు పరిధి లో ఉదయం 6:30 గంటలకు ఆయన ప్రతి గడప గడపకు తిరుగుతూలిప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో తెలుసుకోవడం, ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించడమే లక్ష్యంగా గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి గడపకి వస్తున్నానని రామ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయంటూ జనం మెచ్చుకోలుదుష్ట చతుష్టయం ఎన్ని ఆరోపణలు చేసిన 2024లో జగనన్నకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

శ్రీసిటీ శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో
అలరించినవిష్ణు సహస్రనామ పారాయణం,వీణావాదం

విశాలాంధ్ర– సత్యవేడు: శ్రీసిటీ ఆధ్యాత్మిక, సాహిత్య వేదిక శ్రీవాణి ఆధ్వర్యంలో స్థానిక శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద శనివారం నిర్వహించిన శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం, వీణావాదం కార్యక్రమాలు భక్తులను ఎంత గానో అలరించాయి.సూళ్లూరుపేట గాయత్రీ నగర్ కు చెందిన మహిళా భక్త బృందంశ్రీ విష్ణు సహస్రనామ పారాయణం చేసి, పారాయణం వలన కలిగే ప్రయోజనాలను భక్తులకు వివరిం చారు. వాకచర్ల సుష్మ చేసిన శ్రావ్యమైన వీణావాదన భక్తులను తన్మయత్వానికి గురి చేసింది. హంసధ్వని రాగంలో 'శక్తి సహిత గణపతి' కీర్తనతో ప్రారంభించి, శ్రీరాగంలోని 'అంబ పరమే శ్వరి', పాడి రాగంలో అన్నమాచార్యుల 'చక్కని తల్లికి', యము నా కళ్యాణి రాగంలో భారతీ తీర్థ మహాస్వామి వారి "గరుడ గమన తవ" తదితర పలు కీర్తనలను వీనుల విందుగా వీణ పై పలుకించింది.ఈ కార్యక్రమంలో శ్రీసిటీ మరియు పరిశ్ర మల ఉద్యోగులు,చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. నిర్వాహకులుభక్తులందరికీ తీర్థ,అన్నప్రసాదాలు అందజేశారు.

పిల్లల ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

విశాలాంధ్ర– రేణిగుంట : రేణిగుంట మండలం కరకంబాడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో బాలల దినోత్సవం పురస్కరించుకొని ప్రజాశక్తి పిల్లల ప్రత్యేక సంచిక చిరుమువ్వలు పుస్తకాన్ని శనివారం ఉదయం పాఠశాల ప్రధా నోపాధ్యాయులు కే పుష్పలత ,యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల రెడ్డి జిల్లా ప్రజా శక్తి జిల్లా బ్యూరో ఇన్చార్జి గోపి, జిల్లా ఇన్చార్జి పి శ్రీనివాసులు తదితరులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి దండు రామచంద్రయ్య, ఉపాధ్యాయులు మురళి, రవీంద్ర ,రాధాకృష్ణ ,అబ్దుల్ రషీద్ మరియు ప్రజాశక్తి సిబ్బంది కే గురప్ప, ఏం సురేష్, జి మునుమోహన్, విలేఖరి సుధీర్ లు పాల్గొన్నారు. అనంతరం యుటిఎఫ్ ఆధ్వ ర్యంలో మండలంలోని ఉన్నత పాఠశాలల గ్రంథాలయాలకు ఈ ప్రత్యేక సంచిక అందిస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి కే ముత్యాల రెడ్డి తెలిపారు.

తొలగించినకార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

వారం రోజుల్లో సమస్య పరిష్కరించాలి - లేదంటే టిటిడి ఏడి బిల్డింగ్ వద్ద ధర్నా

రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు

విశాలాంధ్ర–తిరుపతి : టిటిడి కళ్యాణ కట్టలో పనిచేసే మనుషులుగా చూడాలని. వారి హక్కులను కాల రాయవద్దని. కార్మిక చట్టాలను సక్రమంగా అమలు చేయాలని పలువురు డిమాండ్ చేశారు. తిరుమల కళ్యాణ కట్ట బార్బర్ల సంఘం ఆధ్వర్యంలో శనివారం వేమన్న విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. టీటీడీ కళ్యాణ కట్ట బార్బర్ లో తో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐటి జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ టీటీడీలో గత కొన్ని సంవత్సరాలుగా తిరుమలలో పనిచేసే కళ్యాణకట్ట బార్బర్లను టీటీడీ యాజమాన్యం వేధింపులు గురి చేయడం సరికాదన్నారు. టీటీడీలో కళ్యాణకట్ట బార్బర్లను 849 మంది పని చేస్తున్నారని చెప్పారు. కే ఓ డి పద్ధతి పేరుతో 49 మందిని తొలగించడం అన్యాయమన్నారు. తొలగించిన 49 మంది బార్బర్లను ఏడాది పాటు ఉద్యోగం ఇవ్వకుండా వేధిస్తున్నారని చెప్పారు. వారి కుటుంబాలు వీధిన పడ్డాయి అని చెప్పారు. టీటీడీ బోర్డు మెంబర్ యానాదయ్య ఈ సమస్యను పట్టించుకోకపోవడం శోచ.నీయమన్నారు. బట్టలిప్పి తనిఖీ చేయడం సిగ్గుచేటని చెప్పారు. టీటీడీ ఈవో ధర్మారెడ్డి టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి వెంటనే స్పందించి తిరుమల కళ్యాణ కట్ట లో పనిచేసే బార్బర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే టీటీడీ ఏడి బిల్డింగ్ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వి నాగరాజు మాట్లాడుతూ టీటీడీలో కార్మిక చట్టాలు సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. కే ఓ డి చట్టం ఎక్కడా లేదని తిరుమల కళ్యాణకట్ట లో పనిచేసే బార్బర్లకు ఎందుకు పెట్టారని ప్రశ్నించారు. కళ్యాణ కట్ట పీస్ రేటు అసోసియేషన్ కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ బార్బర్లను వేధిస్తున్నారనిచెప్పారు. బార్బర్లు ఎక్కడ అవినీతికి పాల్పడడం లేదని గుర్తు చేశారు. టీటీడీ యాజమాన్యం తమపై కక్షకట్టడం అన్యాయమని చెప్పారు. కే ఓ డి చట్టాన్ని రద్దుచేసి తొలగించిన బార్బర్లకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. బార్బర్ల సంఘం మహిళ నాయకురాలు రాధాదేవి మాట్లాడుతూ తిరుమల కళ్యాణ కట్టల్లో మహిళా బార్బర్లను బట్టలిప్పి తనిఖీ చేయడం దారుణమని అన్నారు. భారతదేశంలో ఎక్కడ జరగడం లేదని గుర్తు చేశారు. మహిళలను తనిఖీ చేసే పద్ధతిని వెంటనే మానుకోవాలని కోరారు. కే ఓ డి పేరుతో తొలగించిన కార్మికులను పనులో తీసుకోవాలని డిమాండ్ చేశారు. కళ్యాణ కట్ట బార్బర్ల సంఘం నాయకులు గంగులప్ప మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుంచి బార్బర్ల సమస్యల కోసం పోరాడి అనేకహక్కులను, సాధించుకున్నామని, ఇప్పుడు కళ్యాణ కట్టలు అవినీతి జరుగుతుందని సాకుతో బార్బర్లను వేధించడమే కాకుండా ప్రశ్నించిన వారిని ఉద్యోగాలలో తొలగించడం అన్యాయమన్నారు. బార్బర్ల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిఐటి యు జిల్లా నాయకులు ఐద్వా జిల్లా కార్యదర్శి సాయి లక్ష్మి అధ్యక్షులు జయంతి, సిపిఎం నగర నాయకులు వేణు, పలువురు పాల్గొన్నారు.

విజేత పాఠశాలలో దీపావళి సంబరాలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : విజేత ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. సత్యభామ నరకాసురుని వధ చేసిన సందర్భంగా నరక చతుర్దశి, దీపావళి వేడుకలను నిర్వహించు కోవడం మన సనాతన సంప్రదా య మని పాఠశాల డైరెక్టర్ సుబ్బరామిరెడ్డి పిల్లలకు పండుగ ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. ప్రతి ఒక్కరు కూడా టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్త వహించి ఆనందమైన భద్రతతో దీపావళి పండుగ జరుపుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రామ్ ఉమాసింగ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నందు జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని కళాశా లలో జాతీయ విద్యా దినోత్సవ వేడుక లు నిర్వహించారు. 2023 సంవత్సరానికి గాను ప్రభుత్వం విద్యా దినోత్సవానికి ప్రకటించిన నేపథ్యం " స్థిరమైన విద్య కోసం వినూత్నమైన అభ్యాసం ", ఈ నేపథ్యాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశేఖర్ విద్యార్థి నులకు వివరించారు. తెలుగు అధ్యాపకులు డాక్టర్ నీరజ మాట్లాడుతూ అజాద్ స్వాతంత్ర సమర సేవలను కొనియాడారు. చరిత్ర అధ్యాపకులు పద్మ ప్రియ మాట్లాడుతూ స్వతంత్ర భారతావనిలో విద్యాభివృద్ధి కోసం అజాద్ చేసిన సేవలు అభినందనీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సుమతి, జమీల, సునీత, ప్రసన్న, విద్యార్థినులు పాల్గొన్నారు.

3వ స్పెల్ ఆరు రోజుల రెసిడెన్షియల్ శిక్షణ ముగింపు కార్యక్రమం

విశాలాంధ్ర-తిరుపతి : 2026 -27 నాటికీ మూడో తరగతి చదివే ప్రతి విద్యార్థి స్పష్టంగా చదవడం రాయడం గణిత ప్రక్రియలు సాధించే దిశగా ప్రతి ఉపాధ్యాయుడు మిషన్ మోడ్ లో పనిచేయాలని డాక్టర్ శేఖర్ అన్నారు. విశ్వం హైస్కూల్ తిరుపతి నందు చిత్తూరు,తిరుపతి, నెల్లూరు జిల్లాల నుండి మహిళా శిశు సంక్షేమ అభివృద్ధి డిపార్ట్మెంట్ మరియు పాఠశాల విద్యా శాఖ నుండి ఎంపికైన డిఆర్పిలకు ఆరు రోజులు పాటు రెసిడెన్సియల్ శిక్షణ కార్యక్ర మం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ శిబిరానికి రాష్ట్ర పరిశీలకులుగా డాక్టర్ పెంచలయ్య హాజరైనారు.మూడు జిల్లాల నుండి 200 మంది హాజరైన ఈ శిక్షణ కార్యక్రమం ముగింపు కార్యక్రమంలో తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ శేఖర్ గారు మాట్లాడు తూ "భాష మరియు గణితంలో పునాది అభ్యసనం పటిష్టంగా ఉంటే విద్యార్థి అన్ని విషయాలు నేర్చుకోవడము సులభతరం అవుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.పాఠశాల సంసిద్ధత మేళా మరియు బోధన అభ్యసన కృత్యాల మేళ ను నిర్వహించడం ద్వారా విద్యార్థులకు బడి పట్ల ఆసక్తిని కలిగించి పాఠశాల వాతావరణమునకు అలవాటు పడడానికి సహాయపడుతుం ది.ట్రైనింగ్ లో నేర్చుకున్న విషయాలను పాఠశాల స్థాయిలో అమలుపరచి విద్యార్థులలో పునాది అభ్యసనము మరియు గణిత ప్రక్రియల సాధనకు కృషి చేయాలని అలాగే విద్యాబో ధనలో సాంకేతికను జోడించి తరగతిగదిని ఆహ్లాదకరంగా మార్చుకోవాలని తద్వారా విద్యార్థు లలో చదువు పట్ల ఆసక్తిని పెంపొందింపజేయాలని జిల్లా అకడమిక్ మోనిటరింగ్ ఆఫీసర్ శివ శంకరయ్య డిఆర్పిలను కోరినారు.ఈ కార్యక్రమంలో విశ్వం స్కూల్ అధినేత విశ్వనాథ్ రెడ్డి పాల్గొని పలువురు కె ఆర్ పి లను దుస్సాలువ లతో వ సన్మానించారు, ఈ కార్యక్రమం నందు పుష్ప, అసిస్టెంట్ మధు, సూపరిండెంట్ రోహిణి భాయ్, రాజారా మ్,కే ఆర్పీలు అనిత , పద్మజ , నరసయ్య సంస్థ కోఆర్డినేటర్లు చందు, గోపికృష్ణ , మురళి, గణేష్, శ్రావణి, మల్లికార్జున్ ఇతరులు పాల్గొన్నారు.

దక్కిలి మండలంలో బాబుతో భవిష్యత్తు గ్యారంటీ

విశాలాంధ్ర - వెంకటగిరి: దక్కిలి మండలములోని తీర్థం పాడు గ్రామ పంచాయతీ నందు జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచార కార్యక్రమంలో భాగంగా నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటి ఇంటికి తిరుగుతూ బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ బాండ్ రూపంలో లబ్ధిదారులకు అందజే స్తూ, ప్రజా వేదిక ఏర్పాటు చేసి ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను మరియు 2024లో చంద్ర బాబు నాయుడు అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి సంక్షేమాల గురించి ప్రజలకు వివరిస్తున్న వెంకటగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఇంచార్జివర్యులు కురుగొండ్ల రామకృష్ణ ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పోలంరెడ్డి కోటేశ్వర రెడ్డి, క్లస్టర్ ఇంఛార్జీ ఏలేశ్వరం రామచంద్రయ్య, యూనిట్ ఇంచార్జీలు, బూత్ ఇంఛార్జీలు, మండల కమిటీ నాయ కులు బల్లమ్ కుమార్, హరినాథ్, ముద్దా శివప్రసాద్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, అయ్యప్ప రెడ్డి, దుగ్గి వెంకటేశ్వర్లు, ఐటీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఘట్టమనేని రమణ, గ్రామ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అధైర్య పడకండి అండగా ఉంటా

- ఏనుగుల దాడులకు అడ్డుకట్ట వేసేలా చర్యలు
- ఏనుగులు వచ్చే మార్గాల్లో కందకాలు తవ్విస్తాం
- పంట నష్టపరిహారం త్వరగా అందేలా చేస్తాం
- రైతులకు తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హామీ

విశాలాంధ్ర - పాకాల : ఏనుగుల దాడిలో పంటలు నష్టపోయిన రైతులు అధైర్య పడవద్దని తాము అండగా ఉంటామని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తెలిపారు. శనివారం పాకాల మండలం ఈ పాలగుట్టపల్లి , పది పట్ల బైలు ,పేరసానిపల్లి పంచాయతీల పరిధిలో గత వారం రోజులుగా ఏనుగులు నష్టపరిచిన పంట పొలాలను జిల్లా అటవీ శాఖ అధికారి సతీష్ కుమార్ రెడ్డి , అటవీ రేంజ్ ఆఫీసర్ మాధవి లతలతో కలిసి మోహిత్ రెడ్డి పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడి ధైర్యం చెప్పారు .అడవుల నుండి బయటకు వచ్చే ఏనుగుల గుంపు ను ముందుగానే పసిగట్టి దారి మళ్లించేందుకై డ్రోన్ కెమెరాలను వినియోగించనున్నట్లు తెలిపారు .ఏనుగులు వచ్చే మార్గాలలో 25 లక్షల రూపాయల వ్యయంతో కందకాలు తవ్వడంతో పాటు పటిష్టమైన రైలింగ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. పంట లను కాపాడుకునేందుకు రైతులందరూ సంఘటితంగా పోరాడాలని అంతేకాకుండా ఎవరికివారు టపాకాయలు పేల్చి పక్క గ్రామాలపై కి ఏనుగులను మళ్ళించరాదన్నారు. పంట నష్టపోయిన రైతులకు త్వరగా నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చా రు .జిల్లా అటవీ శాఖ అధికారి సతీష్ రెడ్డి మాట్లాడుతూ వీలైనంత ఎక్కువ మంది సిబ్బందిని ఏర్పాటు చేసి పంట పొలాల పైకి ఏనుగు లు రాకుండా దారి మళ్లించే చర్యలు తీసుకుంటామన్నారు. ఒంటరి ఏనుగు కనిపించినప్పుడు రైతులు జాగ్రత్తగా ఉడాలని గుంపుగా వచ్చినప్పుడు అవి జనం పైకి వచ్చే అవకాశం ఉండదని ఒంటరిగా ఉన్నప్పుడే జనాలపై దూసుకు వచ్చి గాయపరుస్తా యన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు , రైతులు పాల్గొన్నారు.

15న ఏపీటీఎఫ్ ధర్నాను విజయవంతం చేయండి

- ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ పిలుపు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఈనెల 15న ఏపీటీఎఫ్ చే విజయవాడ ధర్నా చౌక్ లో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు బి.మురళీకృష్ణ పిలుపుని చ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ ఈ ధర్నా చేయనున్నట్లు తెలిపారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన 11వ పి.ఆర్.సి బకాయిలు, సకాలంలో ఉద్యోగులకు రావలసిన కరువు బత్యాల ఆర్యస్సులు పీఎఫ్ ఖాతాలో జమ చేయడ ంలో చేస్తున్నా అలసత్వం 149 నెలలు బకాయిలను ఇవ్వవలసి ఉంద న్నారు. ఈ డబ్బులు పుచ్చుకోకుండానే బిల్లు మంజూ రైన కారణంగా ఆదాయ పన్ను చెల్లించిన సందర్భాలు ఉన్నాయని తెలి పారు. అనేక రకాల ఆర్థిక బకాయిలు సుమారు కోట్లకు పైబడి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సి ఉందని, ప్రావిడెంట్ ఫండ్ రుణాలు ఎపిజిఎల్ఐ క్లైములు అన్నీ కూడా పెండింగ్లో ఉన్నందున ప్రభుత్వం తక్షణమే అన్ని బకాయి లు ఉపాధ్యాయ ఉద్యోగులకు చెల్లించాలని కోరుతూ ఈ నెల 15న విజయవాడలో జరిగే ధర్నా కార్యక్రమానికి ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఏపీటీఎఫ్ అధ్యక్షులు బి.మురళీకృష్ణ, రాష్ట్ర పూర్వ ఆడిట్ కన్వీనర్ సుధాకర్, శ్రీకాళహస్తి పట్టణ ప్రతినిధి పూర్వ అధ్యక్షులు కె.వెంకటాద్రి, తొట్టంబేడు మండలం బాధ్యులు బి.ఎన్.ముని రాజ, శ్రీ సరస్వతి భాయి మున్సిపల్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుల జిల్లా సదస్సును జయప్రదం చేయండి

---- మోదుగుల పార్థసారథి ----

విశాలాంధ్ర - గూడూరు : ఈ నెల 26వ తేదీన సూళ్లూరుపే టలో నిర్వహించనున్న చేనేత కార్మికుల జిల్లా సదస్సును జయప్రదం చేయిలని ఆ సదస్సు ఆహ్వాన సంఘం అధ్యక్షులు మోదుగుల పార్థసారథి పిలు పునిచ్చారు. శనివారం ఆయన గూడూరు సీపీఐ కార్యాలయంలో స్థానిక విలేక రులతో మాట్లా డారు. జిల్లా సదస్సుకు రాష్ట్ర స్థాయి చేనేత కార్మిక సంఘ నాయ కులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ సదస్సులో చేనే తల సమస్యలపై చర్చిస్తామన్నారు. ముఖ్యంగా చేనేత దుస్తులపై వేసిన జీఎస్టీని వెం టనే రద్దు చేయాలన్నారు. చేనేత దుస్తుల కొను గోలు సెంటర్ల ద్వారా కార్మికుల నుండి నేరుగా ప్రభుత్వం కొను గోలు చేయాల న్నారు. పట్టు నూలుపై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సబ్సిడీ ఇవ్వాల న్నారు. ప్రతి చేనేత కార్మికునికి అధునాతన మగ్గం ఏర్పాటు కోసం రెండు లక్షలు రూపాయిలు కార్పోరేషన్ ద్వారా 50శాతం సబ్సిడి ఇప్పి ంచాలన్నారు. వర్కింగ్ పెట్టుబ డి బ్యాంకుల నుండి సబ్సిడీతో కూడిన పావలా వడ్డీకిరుణాలి వ్వాల న్నారు. చేనేతలకు 3 సెంట్లు స్థలంలో ఇల్లు, వర్కు షెడ్డును నిర్మించి ఇవ్వాల న్నారు. 45 ఏళ్లు నిండిన చేనేత కార్మికులకు ఫించన్లు ఇవ్వాలన్నారు. ఉప వృత్తులు చేసేవారికి కూడా ఇవ్వాల న్నారు. చేనేత కుటుంబాల పిల్లలు పై చదువులకు వెళ్ళాలంటే కార్పోరేషన్ నుంచి ఉచితంగా కావలసిన డబ్బు ఇవ్వాలన్నారు. నేతన్న నేస్తం మగ్గమున్న వారికే కాకుండా ఉపవృత్తుల వారికి కూడ ఇవ్వాల న్నారు. ఆయా డిమాండ్ల సాధన కోసం నిర్వహి స్తున్న జిల్లా సదస్సుకు చేనేత కార్మికులు, ఉప వృత్తులవారు, చేనేత అభిమా నులు, గతంలో చేనేత పరిశ్రమలో పనిచేసే నవారు విచ్చేసి సభను జయ ప్రదం చేయాల ని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ నియోజకవర్గ కార్య దర్శి జీ. శశి కుమార్, చేనేతకార్మికసంఘంనెల్లూరుజిల్లా కన్వీనర్ చైతన్య పాల్గొన్నారు.

ఎస్వీయూలో ఘనంగా ఆయుధాలు పూజ

విశాలాంధ్ర-తిరుపతి : శ్రీ వేంకటేశ్వర విద్యాలయంలో హార్టికల్చర్ విభాగము ఆధ్వర్యంలో ఆయుధాలు పూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఇంజనీర్ తాండవకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా దీపావళికి యూనివర్సిటీలోని వివిధ విభాగాలలో ఆయుధ పూజ చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ముఖ్యంగా ఇంజనీరింగ్ విభాగంలో ఆయుధ పూజను పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. వర్సిటీ లో ఉన్నటువంటి అన్ని వాహనాలను యూనివర్సిటీ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో పరిశుభ్రం చేసి ఆయుధాల పూజను నిర్వహిస్తామన్నారు హార్టి కల్చర్ విభాగం ఆధ్వర్యంలో మొక్కల మధ్య నిరాడంబరంగా ఆయుధాల పూజ చేయడం ఎంతో ఆనందంగా ఉన్నదన్నారు. ప్రతిరోజు విశ్వవిద్యాల యాన్ని అందంగా తీర్చిదిద్దే హార్టికల్చర్ విభాగానికి ప్రత్యేకంగా ఆయుధాల పూజ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఇ.మధుసూదన్ చంద్రమౌళి రెడ్డి, కోటాగార%శీ% మురళి, సిబ్బంది నాగిరెడ్డి, మునిరాజా, నాగరాజు, వహీద్, నవీన్, ఉమా, జానకి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఉపాధ్యక్షులుగా పల్లం కృష్ణయ్య



విశాలాంధ్ర - గూడూరు : ఏపీఎస్ఆర్టీసీ ఎస్టీ ఎంప్లా యిస్ వెల్ఫేర్ అసోసి యే షన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పల్లం కృష్ణయ్య ఎంపికయ్యారు. పల్లం కృష్ణయ్య గూ డూరు ఆర్టీసీ డిపో డిప్యూటీ సూపరిండెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పల్లం కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పదవికి ఎంపి కచేసిన రాష్ట్ర నాయకులకు, సంఘం గౌరవ అధ్య క్షులు, మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు జూపూడి ప్రభాకర్ రావుకి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

వైసీపీ తీర్థం పుచ్చుకున్న రజక సంఘం నాయకులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పురపాలక సంఘం 22వ వార్డుకు చెందిన రజక సంఘం నాయకులు చెంబేటి సురేష్, చెంబేటి బాలాజీ వారి అనుచరులు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి గారి సమక్షంలో శనివారం వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి జగన్ రజక కులస్తుల కోసం ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై... అలాగే శ్రీకాళహస్తిలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి చేస్తున్నటువంటి అభివృద్ధికి తాము కూడా తోడవాలని ఉద్దేశ్యంతో వైసీపీలో చేరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిష్ ధర్మయ్య, కంచి గురవయ్య, చిర్రి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చాయాపురంలో శని త్రయోదశి పూజలు

పెద్ద ఎత్తున శని భగవానునికి తైలాభిషేకాలు

విశాలాంధ్ర -రామచంద్రాపురం : మండలంలోని రాయలచెరువుకు సమీపంలోని చాయాపురంలో వెలసి ఉన్న శనీశ్వర ఆలయంలో శని త్రయోదశి పూజలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక అర్చకులు ఉంగరాల సుబ్రహ్మణ్యం స్వామి ఛాయాదేవి సమేత శని భగవానునినీ సుప్రభాత సేవతో మేల్కొలిపారు. నిత్య పూజలు చేశారు. త్రయోదశి సందర్భంగా పలువురు భక్తులు తైలాభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. శని గ్రహ దుష్ప్రభావం నుంచి విముక్తి పొందటానికి భక్తులు నువ్వులను స్వామివారికి నైవేద్యంగా సమర్పించి , దీపాలు వెలిగించారు చేపట్టారు. అఖండ భజన కార్యక్రమం నిర్వహించారు. శని త్రయోదశి నాడు శనీశ్వర భగవానునికి నువ్వుల తైలాభిషేకం నిర్వహించటంలో ఉన్న ప్రత్యేకతను అర్చకులు ఉంగరాల సుబ్రమణ్య స్వామి భక్తులకు వివరించారు.శని ప్రభావం గురించి పలువురు భక్తులు అడిగిన ప్రశ్నలకు సందేహ నివృత్తి చేశారు.

జోగి వారి పల్లెలో వైఎస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమం

విశాలాంధ్ర- సదుం : సదుం మండలం జోగివారిపల్లె గ్రామ పంచాయతీలో వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో కంటి పరీక్షలు చేసుకున్న వారిలో 30 మందికి కళ్లద్దాలు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో జేసీఎస్ సదుం మండల ఇంచార్జి ప్రకాష్ రెడ్డి, ఏఎన్ఎమ్ నాగరత్నమ్మ, ఆశ వర్కర్స్ వనజ, లక్ష్మీదేవి, సంధ్య నిలబడి రాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి, మంత్రి వర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి, ఎంపీ మిథున్ రెడ్డి కి తమ కృతజ్ఞతలు తెలియచేసారు.

మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు:వెందోటి

విశాలాంధ్ర -బాలాయపల్లి : దీపావళి పండుగను పురస్కరించుకుని మండలం లోని వైస్సార్సీపీ నాయకులకు, కార్యకర్తలకు మండల ప్రజనీకానికి వైస్సార్సీపీ మండల అధ్యక్షులు వెందోటి కార్తీక్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'దీపావళి అంటేనే చీకటిపై వెలుగు..చెడుపై మంచి.. అజ్ఞానంపై జ్ఞానం..దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయాలకు ప్రతీకగా జరుపుకునే పండుగ అని దీపావళి సందర్భంగా మండల ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు కలగాలని, ప్రజలందరి జీవితాలు శోభాయమానంగా వెలుగొందాలని, ప్రతి ఇంటా ఆనంద కాంతులు విరాజిల్లాలని కోరుకుంటున్నా' అని ఆయన ఆకాంక్షించారు.

మరలా ఆశీర్వదించండి:ఎమ్మెల్యే

విశాలాంధ్ర- పలమనేరు : స్థానిక వైసిపి కార్యాలయంలో మున్సిపాలిటీకి సంబంధించిన 1,2,3, 15,16, వార్డులకు సంబంధించిన పార్టీ నాయకులు, కార్యకర్తలతో పలమనేరు ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ సమావేశమైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ పటిష్టత,2024 ఎన్నికలలో వైఎస్సార్ సీపీ జెండా మరలా పలమనేరులో ఎగురువేసే దిశగా నాయకులకు కార్యకర్తలకు నిర్దేశం చేయడం జరిగిందన్నారు. ఎన్నికల సమయం సమీపిస్తుం డడంతో ప్రతి ఒక్కరూ కష్టపడి పార్టీ కోసం పనిచేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి మరల సీఎం కావాలన్నదే తన ముఖ్య ఉద్దేశం అన్నారు. అనంతరం మాజీ కౌన్సిలర్ నవీన్ ఆధ్వర్యంలోటిడిపికి చెందిన సునీల్, డేవిడ్, ఇద్దరూ సీఎం జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షిణితులై వారు వైసీపీ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యేపార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టౌన్ కన్వీనర్ ఎస్ కే ఎస్ జాఫర్,మండి సుధా, మున్నా, మూర్తి,నాగరాజ్, బిఆర్సి కుమార్, బాలన్న,రహీమ్ ఖాన్, మల్లీ, నవీన్, విజయ్, శశి,రవి,సింగల్ విండో ప్రెసిడెంట్ రఘునాథ్, శ్యామ్ సుందర్ రాజ్,బీడీ మస్తాన్, సోమచంద్రారెడ్డి, సునీల్, డేవిడ్ , హైదర్, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పూర్ణాహుతితో ముగిసిన శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి పవిత్రోత్సవాలు

విశాలాంధ్ర - చంద్రగిరి: శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగిన పవిత్రోత్సవాలు శనివారం పూర్ణాహుతితో ముగిశాయి. ఇందులో భాగంగా ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి, తోమాల, కొలువు నిర్వహించారు. యాగశాల వైదిక కార్యక్రమాల అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం జరిగింది. ఇందులో భాగంగా ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో విశేషంగా అభిషేకం చేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామివారు ఆలయ మాడవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఆ తరువాత యాగశాల వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతి నిర్వహించారు. అదేవిధంగా కుంభప్రోక్షణ, ఆచార్య బహుమానం అందజేశారు. ఈ కార్యక్రమంతో పవిత్రోత్సవాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేకశ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్ చెంగల్రాయలు, అర్చకులు శ్రీనివాసాచార్యులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, ఆర్జితం ఇన్స్పెక్టర్ అనంబట్టు ధనశేఖర్ భక్తులు పాల్గొన్నారు.

బాణాసంచా విక్రయంలో నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు:సిఐ

విశాలాంధ్ర - చంద్రగిరి: దీపావళి పండుగను పురస్కరించుకుని బాణసంచా విక్రయదారులు నిబంధనలు పాటించాలని నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చంద్రగిరి సిఐ రాజశేఖర్ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆయన మాట్లాడుతూ చంద్రగిరి మండల పరిధిలో ముగ్గురు మాత్రమే టపాసులు విక్రయానికి తాత్కాలిక అనుమతి కోరుతూ లైసెన్సుల కోసం దరఖాస్తుచేసుకు న్నారన్నారు. పోలీస్, రెవిన్యూ, ఫైర్ శాఖల అధికారులు నిర్దేశించిన ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో టపాసుల విక్రయాలు నిర్వహించాలన్నారు. లైసెన్సులు మంజూరు కాకముందే టపాసులను నిల్వ ఉంచడం నేరమని జన సామర్థ ప్రాంతాలు, ఇండ్లల్లో టపాసులను నిల్వఉంచుకోకూడదని అలా నిల్వ ఉంచుకోవడం నేరమవుతుందని ఇది వరకే స్పష్టం చేశామన్నారు. టపాసుల విక్రయ కేంద్రాలను తమ సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా జన సామర్థ ప్రాంతాల్లో ఎవరైనా టపాసు నిలువలను ఉంచినట్లయితే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. టపాసులు విక్రయ కేంద్రాల వద్ద ఫైర్ సేఫ్టీ మార్గదర్శకాలను అనుసరించి తగిన జాగ్రత్తలను, అగ్ని నిరోధక సామగ్రిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందిలకు గురికాకుండా ప్రతి ఒక్కరు జయప్రదంగా దీపావళి పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఎలాంటి అవరోధాలు జరగకుండా చాలా జాగ్రత్తగా టపాసులు కాల్చాలని కోరారు. మండల ప్రజలకు ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో మండల అధ్యక్షులు

విశాలాంధ్ర - పెళ్ళకూరు: మండలంలో రావులపాడు పంచాయతీ జుమానుగుంట ఎస్టీ కాలనీ గ్రామంలో బాబుతో భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య పాల్గొన్నారు. బాబుతో భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం ఇంటింటికి వెళ్లి కరపత్రాల అందజేసి బాబు గారు ఆరు పథకాలు సూపర్ సిక్స్ గా చేపట్టారని సంచి కృష్ణయ్య తెలియజేశారు. పేదవాడికి అభివృద్ధి బాటలో ఎదుగుదలకు అన్ని విధాలుగా అభివృద్ధి పదంలో దూసుకొపోవడానికి సూపర్ సిక్స్ లాంటి మేనిఫెస్టో పెట్టారని సంచి కృష్ణయ్య తెలియజేశారు. 2024 ఎన్నికలలో టిడిపి ప్రభుత్వం అధికారంలో వచ్చే విధంగా అందరూ కృషి చేయాలని తెలియపరుస్తూ గత ప్రభుత్వంలో ప్రస్తుత ప్రభుత్వంలో తేడా చూపిస్తూ వచ్చే 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సంచి కృష్ణయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయుడు, వట్టి కొండల శేఖర్ నాయుడు, దామర ప్రసాద్ నాయుడు, మణికితం రమణయ్య, గొడుగు చిన్నయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

టీడీపీ జిల్లా కమిటీలో
ముగ్గురికి చోటు

విశాలాంధ్ర- పలమనేరు : తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంట్ కమిటిలో పలమనేరుకు చెందిన ముగ్గురికి చోటు దక్కింది. ఆ మేరకు జిల్లా టీడీపీ కార్యాలయం నుంచి శనివారం నియమాక ఉత్తర్వులు అందాయి. చిత్తూరు గంగవరం మండలానికి చెందిన రెడ్డి వారి అమరనాథ రెడ్డి (పల్లె రుచులు) ను తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ వాణిజ్య విభాగం జిల్లా ఉపాధ్యక్షులుగానూ, జిల్లా లీగల్ సెల్ అధికార ప్రతినిధిగా గంగవరం మండలంనకు చెందిన ప్రముఖ న్యాయవాది ఎల్. భాస్కర్‌ను, అదేవిధంగా జిల్లా లీగల్ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా పలమనేరు పట్టణానికి చెందిన న్యాయవాది ఎస్. షరీఫ్ లను నియమించినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పులివర్తి నాని నుంచి నియామక పత్రాలు అందాయి. తమపై నమ్మకంతో జిల్లా కమిటీలో చోటు కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు అచ్చన్నాయుడు పలమనేరు నియోజకవర్గ ఇన్చార్జి మరియు మాజీ మంత్రి ఎన్. అమరనాథ రెడ్డితో పాటు జిల్లా కమిటీ వారికి ధన్యవాదాలు తెలియ జేశారు. శక వంచన లేకుండా పార్టీ పటిష్టతకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

అనుమతులతో విక్రయించాలి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : దీపావళి పండుగ పర్వదినాన అనుమతులు పొందినవారు మాత్రమే టపాకాయలు విక్రయించాలని సిఐ విక్రమ్ అన్నారు, మండల కేంద్రంలో శనివారం ఎస్సై వెంకట నరసింహ, సీఐ విక్రములు టపాకాయల దుకాణం పరిశీలించారు. టపాకాయలు విక్రయించు స్థలములు ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ జాగ్రత్తలు వహించాలని వారికి వెల్లడించారు. ప్రభుత్వం చేపట్టిన నియమ నిబంధన ప్రకారం బాణాసంచా దుకాణాలను నిర్వహించాలని తెలిపారు. అనుమతి లేనిదే బాణాసంచా దుకాణాలు నిర్వహించకూడదని, హెచ్చరించారు. అలా నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

నిబంధనల మేరకే టపాసుల విక్రయించాలి

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: పుత్తూరు పట్టణ ప్రాంతంలోని దీపావళిపండుగనుపురస్కరించుకుని టపాకాయల వ్యాపారస్తులు నిబంధనల మేరకే టపాసుల విక్రయాలు జరపాలని పుత్తూరు టౌన్ ఎస్ఐ పి.వెంకట మోహన్ పేర్కొన్నారు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పుత్తూరు మండల పరిధిలోని 12 మంది మాత్రమే టపాసులు విక్రయానికి టెంపరరీ పర్మిషన్లు కోరుతూ దరఖాస్తు చేసుకున్నారన్నారు. పోలీస్ రెవిన్యూ ఫైర్ శాఖల అధికారులు నిర్దేశించిన ప్రాంతాల్లోనే టపాసుల విక్రయాలు నిర్వహించాలన్నారు లైసెన్సులు మంజూరు కాకముందే టపాసులను నిల్వ ఉంచడం నేరమన్నారు. జన సమర్థ ప్రాంతాల్లో ఇళ్లల్లోటపాసులనునిల్వఉంచుకోకూడదని స్పష్టం చేశారు ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రౌండ్ నందు టపాసుల కేంద్రాలపై తనిఖీలు నిర్వహించారు నిబంధనలకు విరుద్ధంగా జన సమర్థ ప్రాంతాల్లో ఎవరైనా టపాసు నిలువలను ఉంచినట్లయితే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు టపాస్ విక్రయ కేంద్రాల వద్ద ఫైర్ సేఫ్టీ మార్గదర్శకాలను అనుసరించి తగిన జాగ్రత్తలను, అగ్ని నిరోధక సామగ్రిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రజలకి ఇలాంటి ఇబ్బంది కలవకుండా ప్రతి ఒక్కరు శుభ సందర్భంగా దీపావళి పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఎలాంటి ఆలోచనలు జరగకుండా చాలా జాగ్రత్తగా టపాసులు కాల్చాలని ఇబ్బంది కలగా ప్రతి ఒక్కరు జాగ్రత్తలుపాటించాలని అధికారులకు సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు.

అమర ఆసుపత్రిలో ఇంట్రా వాస్కులర్ అల్ట్రా సౌండ్ పరికరం

విశాలాంధ్ర - రేణిగుంట : అమర ఆసుపత్రిలో ఇంట్రా వాస్కులర్ అల్ట్రా సౌండ్ అధునాతన పరికరంతొ ఏడు మందికి చికిత్స అందించి విజయవంతంగా డిశ్చార్జ్ చేయటం జరిగిందని ప్రముఖ సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ శివ కృష్ణ తెలిపారు. అమర హాస్పిటల్ లో శనివారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన పై విదంగా తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ శివ కృష్ణ మాట్లాడుతూ ఇంట్రా వాస్కులర్ అల్ట్రా సౌండ్ అనే అధునాతన పరికరం సహాయంతో గడిచిన నెలలో ఇంట్రావాస్కులర్ అల్ట్రాసౌండ్ (ఐ. వి.యు. ఎస్.) అనేది కొరోనరీ ఆర్టరీ లోపలి భాగాన్ని వీక్షించడానికి ఉపయోగించే కాథెటర్-ఆధారిత రోగనిర్ధారణ ప్రక్రియ, ఇది నిజ-సమయ వీక్షణను అందిస్తుందని తెలిపారు. ఈ అత్యాధునిక పరికరం చెన్నై, బెంగళూరు, హైదరాబాదు లాంటి సిటీలలో మాత్రమే పరిమితమైన విధంగా ఉండేదని కానీ ఇప్పుడు తిరుపతిలోని అమర హాస్పిటల్ లో అందుబాటులో ఉండటం అనేది ఎంతో సంతోషకరమైన విషయం అన్నారు. ఈ పరిజ్ఞానం ద్వారా గుండె యొక్క రక్తనాళాన్ని అల్ట్రాసౌండ్ ద్వారా పరీక్షించవచ్చును, రక్తనాళం యొక్క పరిమాణం దానిలోని కొలెస్ట్రాల్ యొక్క తీరుతెన్నులు తెలుసుకోవచ్చున్నారు. అంతేకాకుండా స్టంట్ చేసిన తర్వాత అది సరైన పద్ధతిలో జరిగినదా లేదా అని తెలుసుకోవచ్చున్నారు. స్టంట్ యొక్క జీవితకాలం (పెటెన్సీ రేట్) పెరుగుతుందని తెలిపారు. సి ఏ బి జి అవసరం పడే పేషెంట్స్ కు కూడా కొంతమందికి సిఏ బిజీ అవసరం లేకుండా స్టంట్ తో సరి చేయవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమరరాజ డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగన్ ఏపీకి ఎందుకు కావాలి

విశాలాంధ్ర - వెంకటగిరి : రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏపీకి జగన్ ఎందుకు కావాలి" అనే ఈ కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు అందులో భాగంగా నేడు వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆదేశాలతో, వెంకటగిరి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి నక్కా భానుప్రియ ఆధ్వర్యంలో వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలో "సాలి కాలనీ" సచివాలయం నందు ఏపీకి జగన్ ఎందుకు కావాలి" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందిభానుప్రియమాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఏపీలో అభివృద్ధి జరిగింది, నవరత్నాలు పేరిట ఇచ్చిన హామీలు 99 శాతం అమలు చేసిన ఘనత మన వైఎస్సార్సీపీ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి సాలి కాలనీ సచివాలయం 3వ మరియు 4వ వార్డ్ లో పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులకు నేరుగా వారి ఖాతాలో జమ చేసిన మొత్తం 41,31,73,537 రూఎంలిటీడీపీ ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో 34,108 ప్రభుత్వ ఉద్యోగాలను కల్పిస్తే మన జగనన్న ప్రభుత్వం నాలుగేళ్లలో 4.93 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించారన్నారు, రానున్న 2024 ఎన్నికల్లో మన అందరం కలిసి మళ్లీ జగన్మోహన్ రెడ్డి గారిని ముఖ్యమంత్రి చేద్దామని ఆమె కొనియాడారుఇఈ కార్యక్రమంలో భాగంగా వైస్ చైర్మన్ బాలయ్య 21వ వార్డ్ కౌన్సిలర్ మరియు వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీ టౌన్ కన్వీనర్ ఢిల్లీ బాబు , జిల్లా సంయుక్త కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ , 17వ వార్డ్ కౌన్సిలర్ పూజారి లక్ష్మీ విప్, 3వ వార్డ్ కౌన్సిలర్ ప్రభావతి, 4వ వార్డ్ కౌన్సిలర్ నారాయణ, 9వ వార్డ్ కౌన్సిలర్ కళ్యాణ్, 12వ వార్డ్ కౌన్సిలర్ గోపాల కృష్ణయ్య, 14వ వార్డ్ కౌన్సిలర్ శంకరయ్య, 19వ వార్డ్ కౌన్సిలర్ వహీదా, 23వ వార్డ్ కౌన్సిలర్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

రెండు స్కూటర్లు ఢీ - ఒకరి మృతి

విశాలాంధ్ర - పాకాల : రెండు స్కూటర్లు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా ముగ్గురు తీవ్రంగా గాయపడిన సంఘటన శనివారం పాకాల మండలంలో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఐరాల మండలం గుండ్లపల్లికి చెందిన భాస్కర్ రెడ్డి (70) సొంత పనులు నిమిత్తం పీలేరుకు వెళ్లి తిరిగి వస్తుండగా గురువారం సాయంత్రం దామలచెరువు కర్నూలు పూతలపట్టు జాతీయ రహదారిపై పత్తిపాటి వారి పల్లి సమీపంలో మంగళంపేట సమీపంలోని నన్నూరి వారి పల్లికి చెందిన ముగ్గురు యువకులు చిత్తూరు నుండి మంగళం పెంటకు వస్తూ ఎదురెదురుగా ఢీ కొన్నారు. ఈ సంఘటనలో భాస్కర్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందగా ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి సమాచారం అందుకున్న పాకాల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షత గాత్రులను చికిత్స కోసం తిరుపతి రుయాస్పత్రికి తరలించారు .మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై పాకాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి : మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం గూడూరు పట్టణంలోని భవిష్యత్ కి గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా క్లస్టర్ -3 పరిధిలోని యూనిట్ ఇంచార్జ్, బూత్ కన్వీనర్లతో పార్టీ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. అందరూ తప్పకుండ ప్రతి రోజు పోలింగ్ బూత్ పరిధిలో తిరుగుతూ ప్రభుత్వం చేస్తున్న వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని సూచించారు. రేపు బాబు అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి సంక్షేమాలను వివరించి బాండ్ లను అందించాలని సకోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, దువ్వూరు రవీంద్ర రెడ్డి, క్లస్టర్ ఇన్చార్జ్ నిమ్మకాయల నరసింహులు, యూనిట్ ఇంచార్జ్ లు బత్తిన ప్రణీత్ యాదవ్, ఆర్ఏస్కే సద్దాం హుస్సేన్, పిల్లెల శ్రీనివాసులు, బూత్ కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు.

హంస వాహనంపై సరస్వతి అలంకారంలో సిరులతల్లి

విశాలాంధ్ర - తిరుచానూరు: శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో రెండో రోజైన శనివారం రాత్రి హంస వాహనంపై సరస్వతి అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. హంసకున్న విలక్షణ ప్రతిభ ఏమిటంటే పాలను, నీటిని వేరు చేయగలగడం. అలాగే యోగిపుంగవులు కూడా జ్ఞానం, అజ్ఞానం తెలిసి మెలగుతారు. అలాంటి మహాయోగి పుంగవుల హృదయాలలో జ్ఞానస్వరూపిణియైన అలమేలుమంగ విహరిస్తూ ఉంటుంది. జ్ఞానార్జనకై సరస్వతీదేవిని ఉపాసించే సాధకులు "హంసవాహన సంయుక్తా విద్యాదానకరీ మమ" అని ఆ తల్లిని ఆరాధిస్తారు.

శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు : టీటీడీ చైర్మన్

వాహన సేవలో పాల్గొన్న టీటీడీ చైర్మన్ శ్రీ భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. తిరుపతి, తిరుచానూరులో అత్యంత సుందరంగా ఆధ్యాత్మికత ఉట్టిపడేలా విద్యుత్ దీపాలంకరణలు, పుష్పాలంకరణలు చేసినట్లు చెప్పారు. భారతీయ సమాజం, సంస్కృతి, ఆచార వ్యవహారాలలో స్త్రీకి ప్రథమ స్థానం ఉందన్నారు. తిరుచానూరులో మాత్రమే అమ్మవారు మాడవీధుల్లో వివిధ అలంకారాలలో విహరించి భక్తులను కటాక్షిస్తారన్నారు.నవంబర్ 14వ తేదీ అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రమైన గజవాహన సేవలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని చెప్పారు.భక్తుల సౌకర్యార్థం టీటీడీ రూ.9.5 కోట్లతో పద్మ సరోవరంను అభివృద్ధి చేసిందన్నారు. నవంబర్ 18వ తేదీన పంచమి తీర్థం సందర్భంగా చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి విచ్చేసే లక్షలాదిమంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని శ్రీ కరుణాకర రెడ్డి చెప్పారు.వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, జేఈవో వీరబ్రహ్మం, సిఈ నాగేశ్వరరావు, విజివో బాలిరెడ్డి, ఆలయ డెప్యూటీ ఈవో గోవింద రాజన్, ఏఈవో రమేష్, ఆలయ అర్చకులు బాబు స్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు శ్రీసుభాష్, గణేష్ పాల్గొన్నారు.

దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : దామోదర్ రెడ్డి సత్యవేడు నియోజకవర్గం ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.మీడియా ద్వారా మండల ప్రజలకి అదేవిధంగా నియోజకవర్గప్రజలకి, మరియు మా వైఎస్ఆర్ కుటుంబ సభ్యులందరికీ, ముఖ్యంగా మా మీడియా ద్వారా ప్రియతమా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, మరియు మా గురువైనటువంటి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి, మరియు మా నియోజకవర్గ ఎమ్మెల్యే అయినటువంటి ఆదిమూలం ి, కూడా పేరుపేరునా దీపావళి శుభాకాంక్షలు.ఈరోజు మనం చూస్తున్నాము మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా మల్ల ఎందుకు కావాలి అనే ఈ కార్యక్రమాన్ని.ఈరోజు ప్రజల ముందుకి తీసుకెళ్తున్నాము. ప్రజల్లో కూడా అనూహ్యమైనటువంటి స్పందనని మేము చూస్తూ ఉన్నాము.ఎందుకంటే ఎవరైనా ఒక వ్యక్తి ఒక ముఖ్యమంత్రి అయిన తర్వాత ఎవరో మనదేశంలో కానీ, మన రాష్ట్రాల్లో కానీ, ఏ ముఖ్యమంత్రి కూడా ప్రజల దగ్గరకు పోయి జవాబుదారీతనంగా మీ పవిత్రమైన ఓటు నాకు వేసి నన్ను ముఖ్యమంత్రిగా గెలిపించినారు.ఈ నాలుగున్నర సంవత్సరం నేను మన ముఖ్యమంత్రిగా పరిపాలించినాను.పాదయాత్రలో మీ కష్టాలను విని ఏవైతే చేస్తానని హామీ ఇచ్చినాను. వాటన్నింటినీ కూడా తూచా తప్పకుండా మాట మార్చకుండా మడిమ తిప్పకుండా 99% మీకు చేసినాను. ఎంత గొప్ప అభిమానాన్ని తండ్రికి మించిన తనయుడిగా తండ్రి కంటే పదింతలు ఎక్కువగా ప్రజల అభిమానాన్ని సంపాదించగలిగినాడంటే నిజంగా జగన్మోహన్ రెడ్డి గారి యొక్క శక్తి భగవంతుడు ఇచ్చినటువంటి ఆశక్తి భగవంతుడు ఇచ్చినటువంటి ఆశక్తి ఆ భగవంతుడు ఆయన్ని ఇంకా కూడా మంచి ఆయురారోగ్యాలతో మల్ల గూడా ఆయన జీవిత కాలం మన రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండాలని ప్రజలు దీవించాలని ఈ మీడియా ద్వారా నేను అందరిని కోరుకుంటూ ఈ అవకాశాన్ని నాకు ఇచ్చినటువంటి మీడియా మిత్రులందరికీ కూడా దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ.

మాజీ చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణతో శ్రీశైలంలో మల్లన్నను దర్శించుకున్న మస్తాన్‌యాదవ్

విశాలాంధ్ర - వెంకటగిరి : శ్రీశైలంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని భారత మాజీ ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ ఎన్వీ రమణ దంపతులతో పాటు డాక్టర్ మస్తాన్ యాదవ్ దర్శించుకు న్నారు.వీరికి భ్రమ రాంబ అతిథి గృహం వద్ద దేవస్థానం ఈవో పెద్దిరాజు పుష్ప గుచ్ఛం అందజేసి సాదర స్వాగతం పలికారు. ఆలయ మహా ద్వారం వద్ద జస్టిస్ ఎన్వీ రమణ దంపతులకు ఆలయం మర్యాదలతో స్వాగతం పలికారు. జస్టిస్ ఎన్వీ రమణతో పాటు డాక్టర్ మస్తాన్ యాదవ్ స్వామి వారికి రుద్రాభి షేకం, అమ్మవారికి నిర్వహించిన పూజల్లో పాల్గొ న్నారు.అనంతరం డాక్టర్ మస్తాన్ యాదవ్ వెంకటగిరి నియోజకవర్గ ప్రజలం దరూసుఖసంతోషాలతోబాగుండాలని మల్లికార్జున స్వామి వారిని కోరుకున్నారు.

ప్రతి ఇంట్లో ఆనందం సంతోషపు వెలుగులు నింపాలి

- టీటీడీ చైర్మన్,ఈవో దీపావళి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-తిరుపతి : తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆశీస్సులతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల జీవితాలలో దీపావళి వెలుగు రేఖలు ప్రసరించాలని, ప్రతి ఇంట్లో ఆనందం, సంతోషపు వెలుగులు వెల్లివిరియాలని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ఎవి ధర్మారెడ్డి ఆకాంక్షించారు. శనివారం ఒక ప్రకటనలో వారు శ్రీవారి భక్తులకు, ఉద్యోగులకు, శ్రీవారి సేవ కులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.శ్రీవారి అనుగ్రహంతో రాష్ట్రం మరి యు దేశం సర్వతోముఖాభివృద్ధి సాధించాలని వారు కోరారు.నవంబర్ 12న శ్రీవారి ఆలయంలో దీపావళి ఆస్థానం.తిరుమల శ్రీవారి ఆలయంలో దీపావళి పండుగ సందర్భంగా ఉదయం 7 నుండి ఉదయం 9 గంటల వరకు బంగారు వాకిలి ముందు గల ఘంటా మండపంలో దీపావళి ఆస్థానం జరుగుతుంది.

మంత్రి ఆర్.కె.రోజాను సన్మానించిన వన్నెకుల క్షత్రియ సంఘం నాయకులు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: పుత్తూరు మండల పరిధిలోని రాష్ట్ర పర్యాటక, సంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసుల మరియు క్రీడా శాఖ మంత్రి వర్యులు ఆర్.కె.రోజా కళ్యాణ మండపం, వృద్ధాశ్రమం, కమ్యూనిటీ హాల్ నిర్మా ణం కోసం స్థలం కేటాయించడం పట్ల వన్నెకుల క్షత్రియ సంఘం నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు వన్నెకుల క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో కళ్యా ణ మండపం, వృద్ధాశ్రమం మరియు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం పుత్తూరు గ్రామీణ మండలం నేసనూరు గ్రామ పంచాయతీ పరిధిలోని 210/2 సర్వే నెంబర్ లో 1.04 ఎకరాల్లో స్థలాన్ని కేటాయించడం జరిగింది. రాష్ట్ర మంత్రి ఆర్.కె రోజా వినతి చేయడంతో ఈ మేరకు రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జి.అనంతరామ్ ఆదేశాలు జారీ చేశారు వన్నె కుల క్షత్రియ సం ఘం నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ నగరి లోని మంత్రి కార్యాల యంలో మంత్రి ఆర్.కె.రోజా ఘనంగా సత్కరించారు ఈకార్యక్రమంలోని యోజకవర్గంలోని వన్నెకుల క్షత్రియ సంఘం నాయకులు, వైస్సార్సీపీ అభిమానులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు రూ. 50వేల కిట్స్ పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి స్టేడియంలో క్రీడలలో రాణించే క్రీడాకారులకు శనివారం 50 వేల రూపాయతో క్రికెట్ కిట్లను ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామం తప్పనిసరి అన్నారు. రోజూ నడవడం వలన బీపీ, షుగర్ వంటి వ్యాధులకు దూరంగా ఉండొచ్చన్నారు. సొంత నిధులతో క్రీడాకారులకు క్రీడా సామాగ్రి అందించడం చాలా ఆనందంగా ఉందన్నారు. స్టేడియంలో ఓ వైపు స్కేటింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తామన్నారు. వాకింగ్ చేస్తున్న మహిళలకు వాష్ రూమ్స్ ఏర్పాటు చేస్తామన్నారు. ఇకపై టపాసుల అంగళ్లు పెట్టకుండా ఉండేలా ప్రభుత్వం నుండి జీఓ తీసుకువస్తానని క్రీడాకారుల కరతాళ ధ్వనుల నడుమ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణాధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, గూడూరు రూరల్ మండలం ఎంపీపీ గురవయ్య, చెమిర్తి సర్పంచ్ బల్లి వెంకటేశ్వర్లు, కొండూరు సునీల్ రెడ్డి, వైసీపీ నాయకులు మహేంద్ర యాదవ్, కొట్టు అశోక్, క్రీడాకారులు పాల్గొన్నారు.

సిరులతల్లికి వేడుకగా
స్నపనతిరుమంజనం

--- భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్న పుష్పాలంకర ---

విశాలాంధ్ర -తిరుపతి : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజైన శనివారం అమ్మవారికి స్నపన తిరుమంజనం శోభాయమానంగా జరిగింది. మధ్యాహ్నం 12.30 నుండి 2.30 గంటల వరకు ఆలయంలోని శ్రీకృష్ణస్వామి ముఖ మండపంలో ప్రత్యే కంగా ఫల పుష్పాలతో రూపొందించిన మండపంలో పాంచరాత్ర ఆగమ శాస్త్రబద్ధంగా ఈ వేడుక వైభవంగా జరిగింది.కంకణభట్టర్ శ్రీ మణికంఠ బట్టర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఇందులో ముందుగా విష్వక్సే నారాధన, పుణ్యాహ వచనం, నవకలశాభిషేకం, రాజోపచారం నిర్వహిం చారు. అనంతరం ఛత్ర చామర, వ్యజన దర్పణాది నైవేద్యం, ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం చేపట్టారు. పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, గంధంతో స్నపనం నిర్వహించారు. శంఖధార, చక్రధార, సహస్రధార, మహాకుంభాభిషేకాలను నిర్వహించారు.ఏడు రకాల మాలలుఈ సందర్భంగా తైత్తరీయ ఉపనిషత్తు, పురుషసూక్తం, శ్రీప్రశ్నసంహిత మంత్రాలను అర్చకులు పఠించారు. ఈ వేడుకలో ఒకో క్రతువులో ఒక మాల వంతున ఏడు రకాల మాలలను అమ్మవారికి అలంకరించారు. గుమ్మడి గింజలు, గోల్డ్ గ్రేప్స్, స్వీట్ కార్న్, సంపంగి మరియు వృచి, పింక్ రోజ్ పెటల్స్, తామరపూల గింజలు, తులసి, రంగురాళ్లతో కూడిన రోజామాలలు అమ్మవారికి అలంకరించారు. ఆకట్టుకున్న ఫల పుష్ప మండపం స్నపనతిరుమంజనం నిర్వహించే శ్రీ కృష్ణముఖ మండపాన్ని వివిధ రకాల సాంప్రదాయ పుష్పాలు, కట్ ఫ్లవర్స్, అపురూపమైన పుష్పాలు, యాపిల్, ద్రాక్ష, , ఆస్ట్రేలియా ఆరంజ్ తదితర ఫలాల తో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ఈ మండపాన్ని 20 మంది టీటీడీ గార్డెన్ సిబ్బంది రెండు రోజుల పాటు శ్రమించి అలంకరం చారు. .భక్తులను విశేషం గా ఆకట్టుకున్న పుష్పాలంకరణశ్రీపద్మావతి అమ్మ వారి ఆలయంలోని ధ్వజ మండపం, గర్భాలయం, శ్రీకృష్ణస్వామివారి ఆల యం, శ్రీ సుందరరాజస్వామివారి ఆలయం, వాహనమండపం, ఆస్థానమం డపం టీటీడీ గార్డెన్ విభాగం ఆధ్వర్యంలో వివిధ రకాల పుష్పాలతో అలంకరి ంచారు. దాదాపు 70 మంది సిబ్బంది మూడు రోజుల పాటు శ్రమించి సుందరంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో గోవిందరాజన్, ఏఈవో రమేష్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

అబుల్ కలాం వ్యక్తి కాదు మహాశక్తి

----- ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి -----

విశాలాంధ్ర -చిత్తూరు: భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం వ్యక్తి కాదని మహాశక్తిని ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి తెలి పారు. స్వాతంత్రం వచ్చాక దేశ మొట్ట మొదటి విద్యాశాఖ మంత్రిగా పనిచే సిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు శనివారం చిత్తూ రులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆర్టీసీ వైస్‌చైర్మన్ .విజయా నందరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిత్తూరు నగరంలోని పాత బస్టాండులో కార్పొరేషన్ కో-ఆప్షన్ సభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అనూ సమక్షంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య అనేది వికాశం, విజ్ఞానం, వివేకం, విజయంతో వస్తుందన్నారు. స్వాతంత్రం రాకమునుపు జర్నలిస్టుగా పనిచేస న అబుల్ కలాం బ్రిటీష్ వారి గుండెల్లో అక్షరాన్ని దించారన్నారు స్వాతం త్రం వచ్చాక దేశ తొలి విద్యాశాఖ మంత్రి పదవి చేపట్టి కొత్త సంస్కరణలకు ఊపిరి పోసినట్లు చెప్పారు.. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కూడా విద్యా రంగాన్ని ప్రపంచం చూసేలా కొత్త ఒరవడిని తీసుకొచ్చారని. ఒక సామాన్య కుటుంబంలో పుట్టిన పేద విద్యార్థికి సీబీఎస్ఈ, ఇంటర్నేషనల్ పాఠాలు చెప్పేలా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దుతున్నారు. చిత్తూరు ప్రజల కోసం డీవీ కంపెనీ ద్వారా సాఫ్ట్వేర్ కంపెనీను చిత్తూరు సమీపంలో ఏర్పాటు చేస్తున్నామని త్వరలోనే ఇది ప్రారంభమవుతుందని దీని ద్వారా వేలాది మంది యువత ఉన్నచోట సాఫ్ట్వేర్ రంగంలో పనిచేసే అవకాశం లభిస్తుంది. అన్నారు. కో-ఆప్షన్ సభ్యులు అనూ మాట్లాడుతూ ఏ ప్రభుత్వ హయం లోనూ చిత్తూరులోని ముస్లింలకు మేలు జరగలేదని, విజయానందరెడ్డి గత నాలుగేళ్లుగా ముస్లీం కుటుంబాలకు రంజాన్ తోఫా అందచేశారని తెలిపారు. చిత్తూరులో మార్కెట్ గేటును విజయానందరెడ్డి భరిస్తూ వ్యాపారులకు ఎంతో మేలు చేశారన్నారు. పేద విద్యార్థుల ఉచిత విద్యకు సైతం ఆర్థిక సాయం అందిస్తూ, విదేశాల్లో కూడా వాళ్లను చదివిస్తు న్నారన్నారు. అనంతరం 2 వేల మంది విద్యార్థులకు నోటు పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సయ్యద్, ప్రభుత్వ ఖాజీ కరీముల్లా, పీసీఆర్ ప్రిన్సిపల్ అబ్దుల్ మజీజ్, మతపెద్దలు ఫిర్దోస్ మౌలాన, ఇలియాజ్ హరజత్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అరగొండ కరీమ్, గని, రషీద్, మస్తాన్, చాపు, షమీ, రియాజ్, అక్రమ్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

రానున్న శాసనసభ ఎన్నికల్లో 175 స్థానాలు మావే

---- ఎంఎల్సీ భరత్ ----

విశాలాంధ్ర - రామకుప్పం : రానున్న 2024 శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలో 175కు 175 వైసీపీ దే విజయమని చిత్తూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు ఎంఎల్సీ భరత్ ధీమా వ్యక్తం చేశా రు శనివారం మండల పరిధి లోని మనేంద్రం గ్రామ పంచాయతీలో వైసీపీ జెండాను ఆవి ష్కార కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి సామాన్య ప్రజల ను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న తీరును సామాన్య ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని అర్హులైన ప్రతి ఒక్కరికీ రాష్ట్ర ప్రభు త్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతు న్నా యని లబ్ధిదా రులు జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని తెలిపారు కార్యక్ర మం లో మండల వైసీపీ అధ్యక్షుడు బాబురెడ్డి కో కన్వీనర్ చంద్రారెడ్డి ఎంపీపీ సుబ్రహ్మణ్యం జెడ్పీటీసీ నితిన్ మం డల కో ఆప్షన్ సభ్యులు బర్కతుల్లా మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు మురళి స్థానిక సర్పంచ్ ఉషారాణి మాజీ సర్పంచ్ రఘు కేశవరెడ్డి యశ్వంత్ రెడ్డి , వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

పెద్దశేష వాహనంలో సాంస్కృతిక విందు

విశాలాంధ్ర-తిరుపతి : కొనసాగుతున్న శ్రీ పద్మా వతి అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో రెండో రోజైన శనివారం ఉదయం పలు రాష్ట్రాలకు చెం దిన ప్రతిభావంతులైన కళాకారులు పెద్ద శేషవా హనం ముందు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శన తిరుచానూరులో భక్తులను ఉర్రూతలూగించింది హైదరా బాద్‌కు చెందిన 20 మంది కళాకారులు భరతనా ట్యం శైలిలో నృత్య బ్యాలెట్‌తో అన్నమ య్య సంకీర్త నలను అందించగా, కేరళలోని పాలక్కాడ్‌కు చెందిన 16 మంది సభ్యుల బృం దం ప్రత్యేకమైన చండీ మేళాన్ని ప్రదర్శి ంచింది. అనంతపూర్‌లోని శ్రీకృష్ణ నాట్యాల యానికి చెందిన 20 మంది యువకులు ప్రదర్శించిన వో ణి నృత్యం, సురేష్ బృందం చేసిన కలశం నృ త్యం ఆకట్టుకున్నాయి. తమిళనాడుకు చెందిన భరతకళ అకాడమీ విద్యా ర్థులు మహాలక్ష్మి నృత్యాన్ని ప్రదర్శించగా, చెన్నైకి చెందిన రాగిణి సంగీత నృత్యాలయ అద్భుతమైన ఖడిగ నృత్యాన్ని ప్రదర్శించింది.తిరుపతిలోని ఎస్వీ కాలేజ్ ఆఫ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ కళాశాల విద్యార్థులు పద్మావతి డ్యాన్స్ బ్యాలెట్‌ను ప్రదర్శించి, రాజ మండ్రికి చెందిన పార్వతి బృందం కోలాట అంశాన్ని ప్రదర్శించారు.